జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...
రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 03 | హైదరాబాద్, అక్టోబరు 29 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## ఆ ముగ్గురు నిందితులు ..
# నగరం దాటి వెళ్లొద్దు..

### ఫాంహౌస్ కేసు నిందితులకు హైకోర్టు ఆదేశం



హైదరాబాద్: టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిన ముగ్గురు నిందితులు హైదరాబాద్ నగరం విడిచి ఎక్కడికీ వెళ్లరాదని హైకోర్టు షరతు విధించింది. బీజేపీలో చేరేలా టీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో బేరసారాలకు పాల్పడటంతో.. బీజేపీ ఏజెంట్లు రామచంద్ర భారతి, సింహయాజి, నందకుమార్‌లపై మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను గురువారం రాత్రి ఏసీబీ కోర్టులో హాజరుపర్చగా సరైన సాక్ష్యాధారాలు లేవంటూ రిమాండ్‌కు నిరాకరించింది.దాంతో సైబరాబాద్ పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. దాంతో నిందితులు ముగ్గురు 24 గంటలపాటు హైదరాబాద్ విడిచి వెళ్లరాదని కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. నిందితులు తమ చిరునామా వివరాలను సైబరాబాద్ కమిషనర్‌కు అందజేయాలని ఆదేశించింది. ఈ కేసులో కీలక వ్యక్తి, పోలీసులకు ఫిర్యాదు చేసిన టీఆర్ఎస్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డితో ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ ఏవిధమైన సంప్రదింపులు జరపరాదని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి విచారణను శనివారం ఉదయం తొలి కేసుగా చేపట్టనున్నట్లు ప్రకటించింది.



## 'పక్షి'కి రెక్కలొచ్చాయ్..

### ట్విట్టర్‌ను హస్తగతం చేసుకున్న ఎలాన్ మస్క్

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ట్విట్టర్‌ను హస్తగతం చేసుకున్నారు. 44 బిలియన్ యూఎస్ డాలర్లతో తన చేతిలోకి తీసుకున్నారు. మన కరెన్సీలో ఈ మొత్తం ఒప్పందం విలువ సుమారు రూ. 3.37 లక్షల కోట్లు. ఈ ఒప్పందం తర్వాత 2013 నుంచి పబ్లిక్ కంపెనీగా ఉన్న ట్విట్టర్, ఒక ప్రైవేట్ కంపెనీగా మారిపోయింది. (మిగతా 2లో..)

## పార్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా గోన నాగరాజు..



కర్నూలు (ప్రజాపాలన ప్రతినిధి ):బహుజన రాజ్యాదికార దిశగా పనిచేస్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) . పూలే ,అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో కి తీసుకెళ్లే లక్ష్యంగా నిర్మాణాత్మకంగా కమిటీ నియామకాలను చేపట్టింది.ఈ నియామకాలలో భాగంగా కర్నూల్ లో జరిగిన పార్స్ సమావేశం లో స్టేట్ కో ఆర్డినేటర్ గా గొన నాగరాజు,డి ఇ ఇ (ఇరిగేషన్ ) బాధ్యతలు స్వీకరించారు. ఎన్ జి ఓ హోమ్ నందు జరిగిన మరొక సమావేశంలో పార్స్ వివిధ విభాగాలకు కమిటీలను నియమించారు.

నూతనంగా నియమితులైన వారి వివరాలు...

బాతుల.సంజీవ రాయుడు..పొలిటికల్ విభాగం .నందికొట్కూరు. పి.రమేష్ పొలిటికల్ విభాగం నందికొట్కూరు అసెంబ్లీ.ఎం. ఎలీషా ,స్టేట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్..డి. పుల్లయ్య వైస్ ప్రెసిడెంట్ జి. రాజ్ కుమార్ కర్నూల్ పార్లమెంట్ విద్యార్థి విభాగం ప్రెసిడెంట్.కె.సుబ్బన్న నందికొట్కూరు అసెంబ్లీ అంబెద్కర్ యువజన విభాగం ఐ. మాసన్న నందికొట్కూరు వైస్ ప్రెసిడెంట్ ,అంబెద్కర్ యువజన విభాగంబి. పుల్లన్న. నందికొట్కూరు అసెంబ్లీ అంబేద్కర్ యువజన విభాగం.ఎం. శ్రీనివాసులు ,అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ విభాగం ప్రెసిడెంట్. పాణ్యం పి. రాజీవకుమార్ ఆర్ టి ఐ విభాగం ,కర్నూల్ అసెంబ్లీ ప్రెసిడెంట్.నూతనంగా నియమితులైన వారికి ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. పార్స్ వినూత్నంగా ప్రారంభించిన మామ్ పద్ధతిననుసరించి మెంబర్ షిప్ డ్రైవ్ ను చేపట్టి పార్స్ ను మండల, గ్రామ స్థాయి నుండి నుండి బలోపేతం చేయాల్సిందిగా వారికి సూచించారు.

## దేశంలో స్టీల్ ఉత్పత్తిని డబుల్ చేయటమే లక్ష్యం: మోదీ



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: రాబోయే రోజుల్లో దేశంలో స్టీల్ ఉత్పత్తిని డబుల్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. గుజరాత్ లోని సూరత్ లో నిప్పన్ స్టీల్స్ హజారియా ప్లాంట్ విస్తరణ ప్రాజెక్ట్ కి ఆయన వర్చువల్ గా భూమి పూజ చేశారు.భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రభుత్వం 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి చేస్తుందని ప్రధాని మోడీ అన్నారు. గతంలో రక్షణ ఉత్పత్తుల కోసం స్టీల్ ను విదేశాల నుంచి దిగుమతి చేసుకునేవాళ్లమన్నారు. అయితే ఇప్పుడు ఆత్మనిర్భర్ భారత్ కింద %×మీ% విక్రాంత్ ను దేశంలోనే తయారు చేసినట్టు ప్రధాని మోడీ తెలిపారు.

## వస్తామంటే.. చేర్చుకోవడం తప్పేమీ కాదు
# బరాబర్ తీసుకుంటాం
### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ,: భారతీయ జనతా పార్టీలో చేరాలనుకునేవారితో బేరసారాలకు చోటు లేదని, చేరేవారు నేరుగా పార్టీ నేతలను సంప్రదించవచ్చని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. నలుగురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బీజేపీలో చేర్చుకోవడం కోసం కొందరు వ్యక్తులు బేరసారాలు సాగించినట్టుగా విడుదలైన ఆడియో టేపులపై ఆయన స్పందించారు. పార్టీ పేరు చెప్పి ఎవరో స్వామీజీ మాట్లాడితే తమకేం సంబంధమని ఆయన ప్రస్నించారు. ఆయనకేమీ తాము జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (జీపీఏ) రాసివ్వలేదని, చేర్చుకోవాలంటే తామే నేరుగా మాట్లాడతాం తప్ప మధ్యవర్తులతో పనిలేదని అన్నారు.పార్టీలో చేరికల కోసం ఈటల రాజేందర్ నేతృత్వంలో ఒక కమిటీయే ఉందని, పార్టీలో చేర్చుకోవడంలో తప్పేం ఉందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. అయితే ప్రతిరోజూ వందలు, వేల సంఖ్యలో ప్రజలు తమ పార్టీని ఆశ్రయించే పరిస్థితుల్లో చేర్చుకునేవారికి డబ్బులివ్వాల్సిన అవసరం తమకెందుకు ఉంటుందని అన్నారు. ఇప్పటివరకు చేర్చుకున్నవారికి తాము డబ్బులిచ్చి చేర్చుకున్నామా అంటూ ప్రశ్నించారు. చేరేవారు నేరుగా తననుగానీ, తమ పార్టీ నేతలను గానీ సంప్రదించవచ్చని, మధ్యవర్తులతో పనిలేదని స్పష్టం చేశారు. మధ్యవర్తుల పేరు చెప్పి టీఆర్ఎస్ అల్లిన కట్టుకథ కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా బూమ్‌రాంగ్ అయిందని ఎద్దేవా చేశారు. బీజేపీలో చేరేవారికి ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు, కాంట్రాక్టులు (మిగతా 2లో..)

## సీబీఐ విచారణకు ఆదేశించండి..

### ఎమ్మెల్యేల కొనుగోళ్లపై ఈసీకి బీజేపీ ఫిర్యాదు



న్యూఢిల్లీ, : తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ (టీఆర్ఎస్) నేతలపై కేసు నమోదు చేసి సీబీఐతో దర్యాప్తు జరిపించాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేతలు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ నేతృత్వంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, బీజేపీ మీడియా హెడ్ అనిల్ బలూని, బీజేపీ ఎన్నికల కమిటీ నేత (మిగతా 2లో..)

## సీఎం కేసీఆర్ బహిరంగసభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి



చుండూరు: మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా చండూరు మండలం బంగారు గడ్డలో ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మునుగోడు ఓటర్లను సీఎం కోరనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సభా ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం బహిరంగసభ ఇన్‌చార్జి, టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లుతో కలిసి మంత్రి ఎర్రబెల్లి సభా ప్రాంగణం అంతా తిరిగి చూశారు. ఈ సందర్భంగా మంత్రి వెంబడి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాఘవ, సీనియర్ నాయకులు కిషన్ రావు తదితర టీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

## ఎమ్మెల్యేల కొనుగోళ్లపై ప్రకాశ్ రాజ్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో బీజేపీ అనుసరిస్తున్న తప్పుడు విధానాలపై నటుడు ప్రకాశ్ రాజ్ స్పందించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి అలజడి సృష్టించడం బీజేపీకి అలవాటుగా మారిందని వ్యాఖ్యానించారు. అదే పని ఇప్పుడు తెలంగాణలోనూ చేస్తున్నారన్నారు. "ఆ దొంగలకు వేరే పని తెలీదు. ఇక్కడ కొత్తగా ఏమీ చెయ్యట్లేదు. కర్ణాటక, మహారాష్ట్ర.. ఇలా అన్ని చోట్లా వారు ఇలానే చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలి. బీజేపీ, మోడీనో కాదు.. ఎవరైనా ఇలాంటి పనిచేస్తున్నప్పుడు ప్రజలు, మీడియా ప్రశ్నించాలి" అంటూ ఓ నటుడిగా తన అభిప్రాయాన్ని మీడియా ముందు వ్యక్తపరిచారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని ప్రకాశ్ రాజ్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌ల ఆలోచనలు తనకు ఇష్టమని.. వారు తనను ఎంతో గౌరవిస్తారని చెప్పారు. కేసీఆర్ కొన్ని విషయాల్లో చాలా స్ట్రాంగ్‌గా ఉంటారని.. ప్రస్తుత పరిస్థితుల్లో అలా ఉండక తప్పదన్నారు. అయితే, ఆయన వైఖరి కొందరికి నచ్చలేదని చెప్పారు. తెలంగాణ ప్రజలు ఆయన్ని అర్థం చేసుకొని కేసీఆర్ వెంట ఉంటారని ప్రకాశ్ రాజ్ అన్నారు.



డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గారి కాన్స్టిట్యూషన్ ద్వారా వచ్చిన హక్కుతో కుల నిర్మూలనలో భాగంగా కులాల పేరు మార్పు చేయమని అడిగిన, 30రోజుల్లో కులం పేరును మార్పు చేస్తుంది.

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

## రాహుల్ భారత్ జోడోయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



బోనకల్ ,అక్టోబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి: మాజీ ఏసిసి అధ్యక్షులు యువనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్రను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలో గల కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత్ జోడోయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, ఎస్సి సెల్ నాయకులు ప్రేమ్ కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్రు నాయక్ పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం 2వ జాతీయ మహాసభల పోస్టర్ విడుదల



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 28, ప్రజాపాలన: మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం 2వ జాతీయ మహాసభల పోస్టర్ ను లక్షెట్టిపేట్ మండల కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్ నందు శుక్రవారం రోజున తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సి ఐ టి టి ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు కాంతమ్మ మాట్లాడుతూ ఈ మహాసభలు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం నందు నవంబర్ 4,5 తేదీలలో జరుగుతాయని తెలిపారు.దేశ వ్యాప్తంగా మధ్యాహ్నం భోజనం కార్మికులు ఎదుర్కొంటున్నా సమస్యల పరిష్కారం కొరకు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం కొరకు ఈ జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీకటి సత్తవ్వ, మల్లవ్వ, ఎల్లవ్వ, రజిత, పెద్ద మల్లవ్వ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు: మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి, అక్టోబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ నగరాన్ని మోడల్ సిటీగా మార్చాలనే లక్ష్యంతో ప్రజలకు పారదర్శక పాలన, మెరుగైన మౌళిక సదుపాయలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సంబంధిత అధికారులు తమకు అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేసి అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని మేయర్ జక్కా వెంకట్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సర్వ సభ్యసమావేశంలో సుమారు 16 అంశాలతో కూడిన తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.నగర పరిధిలో ప్రజలకు అవసరమైన త్రాగునీరు, సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ ఇతర సమస్యలు లేకుండా చూడాలని సూచించడం జరిగింది. రోడ్లు, డ్రైనేజీ మొదలైన మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టవలసిందిగా అధికారులను అదేశించారు. సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ మొదలైన అభివృద్ధి పనులను చేపట్టెందుకు 14 డివిజన్లకు ప్రతి డివిజన్ కు రూ.20 లక్షలు చొప్పున నిధులు కేటాయించి అభివృద్ధి చేసేందుకు పాలక మండలి ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది."స్వచ్ఛ పీర్జాదిగూడ" లక్ష్యంగా తడి, పొడి, హానికారక చెత్తను సోర్స్ సెగ్రిగెషన్ పద్దతిలో వేరుచేసే ప్రక్రియను ఇప్పటికే అవలంబిస్తున్న ఇండోర్,కోయంబత్తూరు వంటి నగరాలను సందర్శించి ఇక్కడ అమలుచేయడం ద్వారా మంచి ఫలితాలు సాధిస్తున్నామని మరింత సమర్ధవంతంగా దీనిని నిర్వహించేందుకు కార్పొరేటర్లను, కొ ఆప్షన్ సభ్యులు, అధికారులను త్వరలోనే బెంగుళూరు నగరానికి "స్టడీ టూర్" నిర్వహిస్తామని తెలిపారు."ఇండియన్ స్వచ్ఛత లీగ్" కార్యక్రమంలో జాతీయ స్థాయిలో ఉత్తమ పురస్కారం అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఇదే స్ఫూర్తిని ఇకముందు కూడా కొనసాగిస్తూ మరింత మెరుగైన ఫలితాలు రాబట్టాలనే లక్ష్యంతో రాష్ట్ర ఐటి %a% మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రూ2.00 కోట్ల రూపాయలు ప్రకటించడం పట్ల వారికి అలాగే ఇందుకు సహకరించిన కార్మిక %a% ఉపాధి కల్పనా శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి పాలక మండలి తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ డా. పి రామకృష్ణ రావు,తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, డిఈ శ్రీనివాస్,మేనేజర్ జ్యోతి రెడ్డి, ఏఈలు వినీల్ కుమార్, బిక్షపతి, సానిటరీ ఇన్స్పెక్టర్ జానకి, జలమండలి, విద్యుత్ అధికారులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారత తోనే దేశ అభివృద్ధి: జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి



శ్రీరాంపూర్ అక్టోబర్ 28: ప్రజా పాలన :దేశ జనాభాలో దాదాపు సగభాగంగా ఉన్న మహిళలు ఆర్థిక సాధికారత సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సింగరేణి గార్డెన్స్ లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్, సెర్ప్, మెప్మా వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రుణ వితరణ కార్యక్రమానికి హాజరై స్వయం సహాయక సంఘాల సభ్యులకు 35 కోట్ల రూపాయల విలువ గల రుణ సంబంధిత చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. ప్రభుత్వం జిల్లాకు 358 కోట్ల రూపాయలను కేటాయించగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు నుండి 253 కోట్ల రూపాయలను అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా శుక్రవారం రోజున 30 కోట్ల రూపాయలను తెలంగాణ గ్రామీణ బ్యాంకు నుండి, ఐదు కోట్ల రూపాయలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా అందించడం జరిగిందని తెలిపారు. ఆర్థిక సంవత్సర రుణ లక్ష్యాలలో భాగంగా ఇప్పటికే 60 శాతం సాధించడం జరిగిందని, రుణాలు పొందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు సకాలంలో తిరిగి చెల్లించడంతో లక్ష్యసాధన జరుగుతుందని, ఇదే తరహాలో రుణాలు పొందిన సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ అరుణ చెల్లింపులు చేయడం ద్వారా మరింత అభివృద్ధి సాధించవచ్చు అని తెలిపారు. రుణ గ్రహీత సంఘాల సభ్యులు చిన్న పరిశ్రమలు, వ్యాపారాలైన కంగన్ హాల్, ఎంబ్రాయిడరీ వర్క్, టైలరింగ్, క్లాత్ స్టోర్స్, కూరగాయల అమ్మకం లాంటి వాటి స్థాపన ద్వారా ఆర్థిక స్వావలంబన పొందాలని తెలిపారు. మహిళలు డిజిటల్, ఫైనాన్షియల్ లిటరసీ, సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకోవాలని, పోటీ ప్రపంచంలో భవిష్యత్తు కాలం సాంకేతికతపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ఆన్లైన్ పద్ధతి ద్వారా ఇంటి నుండి చిరు వ్యాపారాలు కొనసాగించవచ్చని, కుటుంబ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమైనదని, మహిళల సమిష్టి కృషితో జిల్లా యొక్క ఉత్పత్తి సామర్థ్యం పెంచే విధంగా చూడాలని, జిల్లాలో ప్రస్తుతం స్వయం సహాయక సంఘాల ఎన్.పి.ఏ. 1.75 శాతంగా ఉందని, ఇతర రుణాల ఎన్.పి.ఏ. 4.69 శాతం కంటే చాలా తక్కువగా ఉందని, 0 కు చేరుకునే విధంగా ఋణ సదుపాయం పొందిన ప్రతి ఒక్కరూ సకాలంలో తిరిగి చెల్లించే విధంగా ఒక గ్రూప్ కి సంబందించిన సభ్యులందరూ కలిసికట్టుగా కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం స్వయం సహాయక సంఘల ఋణాలలో 70 శాతం పైగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారానే ఇవ్వడం జరుగుతుందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి.శేషాద్రి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజర్ కె.వి.ప్రసాద్, రీజనల్ మేనేజర్ మురళి మనోహర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఏ.పి.డి. శ్రీనివాస్, పి.డి. మెప్మా బాలకృష్ణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సత్యవతి, స్వయం సహాయక సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## ట్రస్మా వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాం: విద్యార్థి సంఘాల జె ఎ సి



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 28, ప్రజాపాలన: ట్రస్మా వ్యాక్యాల్ని ఖండిస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా జిల్లాలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ట్రస్మా విద్యార్థి సంఘాలను కుల సంఘలని, నకిలీ సంఘలని చేస్తున్న వ్యాఖ్యలను విద్యార్థి జేఏసీ తీవ్రంగా ఖండిస్తూ ప్రైవేట్ పాఠశాలల్లోని లోపాలను బహిర్గతం చేస్తున్నందుకే విద్యార్థి సంఘాలపై ట్రస్మా నాయకత్వం విషం చిమ్మే ప్రయత్నం చేస్తుందని దీనికి ఎవరు భయపడరని అన్నారు, అంతేకాకుండా జిల్లాలోని చాలా పాఠశాలలు ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్నాయని జీవో ఎంఎస్ నెంబర్ 1 పాటించడంలో, విద్య హక్కు చట్టాన్ని అమలు చేయడంలో నిబంధనలను అనుసరించడం లేదని అన్నారు.పాఠశాలలకు కనీస సౌకర్యాలు అయిన ఫైర్, ఆట స్థలాలు లేకుండా ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఫీజులే పరమావధిగా వ్యహరిస్తున్నరని అన్నారు. కుల సంఘాలను నకిలీ విద్యార్థి సంఘాలు అని ఆరోపించడం సరికాదని దానిని నిరూపించాలని, విద్యార్థి సంఘాలు చందాల విషయంలో బెదిరింపులకు గురి చేస్తున్నారని అనడం మానుకొని బెదిరిస్తున్న వారి పేర్లను దమ్ము ఉంటే బహిర్గతం చేయాలని సవాలు విసురుతున్నామని అన్నారు. విద్యను వ్యాపారం చేస్తూ బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులను ఫీజుల పేరుతో వారి తల్లిదండ్రులను వేధిస్తున్నారని కరోనా సమయంలోని ఫీజులను ప్రభుత్వం 60 శాతం మినహాయింపు ఇచ్చినప్పటికీ పూర్తి ఫీజులు చెల్లించాలని తల్లిదండ్రుల పై ఒత్తిడి తెచ్చారని, జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వం సూచించిన ఫీజు రాయితీల విషయంలో ఇబ్బందులు పెడుతున్నారని, ప్రతి ఏడూ తల్లిదండ్రులను సంప్రదించకుండా అడ్డగోలుగా ఫీజులు పెంచుతూ, పుస్తకాలు, దుస్తులు తమ దగ్గర, తాము సూచించిన దగ్గర మాత్రమే కొనాలని చెప్తూ ధన దాహార్తిని తీర్చుకుంటున్నారని, ఈ విషయంలోనే విద్యార్థి సంఘాలు చేస్తున్న పోరాటాలను జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని, వెంటనే ఈ ఆరోపణలను వెనక్కి తీసుకొని విద్యార్థి సంఘాలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో పలు ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని ఈ ఉద్యమంలో విద్యార్థుల తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి శ్రీనివాస్ టి వి యు వి,జమ్మిడి గోపాల్ ఎన్ ఎస్ ఎఫ్, జాగిరి రాజేష్ బి ఎస్ పి,చెన్నూరి సమ్మయ్య ఎం ఆర్ పి ఎస్,బచ్చలి ప్రవీణ్ కుమార్ వి జె ఎస్,చేరలా వంశీ టి పి వి ఎస్,సల్మాన్ బి సి వి ఎస్,వడ్ల కొండ సంజయ్ ఎం ఎస్ ఎఫ్,పురేళ్ల నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## బరాబర్ తీసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

ఉండవని, అలాగే ఏ కేసుల నుంచి రక్షణ కూడా ఉండదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలనకు, నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడేవాళ్లు, సైద్ధాంతికంగా భారతీయ జనతా పార్టీ పట్ల ఆకర్షితులయ్యేవారు చేరవచ్చని తెలిపారు. అయితే పార్టీలో చేరేవారు తమ పదవులు వదులుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈడీ, ఇన్‌కం ట్యాక్స్ కేసుల నుంచి రక్షణ ఉంటుందని ఎవరో స్వామీజీ చెబితే.. నిజమైపోతుందా అని ప్రశ్నించారు. స్వామీజీ సీబీఐ చీఫో, ఈడీ చీఫో కాదని, అలాంటివాళ్లు మాట్లాడిన మాటలకు బీజేపీ నేతలను ప్రశ్నించడం తగదని కిషన్ రెడ్డి అన్నారు.ఇక నందు కుమార్‌తో ఉన్న సాన్నిహిత్యం గురించి ప్రశ్నించగా.. అతను తన నియోజకవర్గానికి చెందిన వ్యక్తి కావడంతో పలు సందర్భాల్లో తనను కలిశాడని. అంతమాత్రాన అతనితో సంబంధాలు ఎలా అంటగడతారని అన్నారు. రోజూ వందలాది మంది కలిసి ఫొటోలు దిగుతారని.. నందు కుమార్ టీఆర్ఎస్ ఎంపీ సంతోష్ సహా హర్షవర్ధన్ రెడ్డి, దానం నాగేందర్.. ఇలా చాలామందితో దిగిన ఫొటోలు కూడా ఉన్నాయని గుర్తుచేశారు.

మా ఎజండాలో లేదు

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టడం తమ ఎజెండాలో లేదని కిషన్ రెడ్డి అన్నారు. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుస్తామని, అలాంటప్పుడు ఇప్పుడు ప్రభుత్వాన్ని కూలదోయాల్సిన అవసరమేంటని అన్నారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో ఇతర పార్టీల్లో తలెత్తిన ఇబ్బందుల కారణంగా ప్రభుత్వాలు కూలిపోతే తాము ప్రభుత్వాలని ఏర్పాటు చేశాం తప్ప ఎక్కడా కూల్చలేదని కిషన్ రెడ్డి అన్నారు. డబ్బులిచ్చి ఎమ్మెల్యేలను కొంటారన్న ఆరోపణలకు బదులిస్తూ.. నిజానికి బీజేపీలో చేరినవారికి ఆర్థికంగా ఎలాంటి లాభం లేకపోగా కష్టనష్టాలే ఉంటాయని అన్నారు. మునుగోడు ఉపఎన్నికల్లో టీఆర్ఎస్ పెడుతున్న ఖర్చును తట్టుకోలేక, ఖర్చుపెట్టడానికి డబ్బులేక తమ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ఇబ్బందిపడుతున్నారని వ్యాఖ్యానించారు.

## సీబీఐ విచారణకు ఆదేశించండి..

(మొదటి పేజీ తరువాయి)

ఓం పాఠక్ శుక్రవారం మధ్యాహ్నం గం. 3.30 సమయంలో కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసింది. మనుగోడు ఉప-ఎన్నికల ప్రచారంలో టీఆర్ఎస్ అనేక రకాలుగా అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ రెండు పేజీల ఫిర్యాదు అందజేశారు.మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో బీజేపీకి వస్తున్న స్పందన, ఆదరణ చూసి టీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని, ఈ క్రమంలో బీజేపీ ప్రచారాన్ని అడ్డుకోడానికి అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ అనేక అడ్డదారులు తొక్కుతున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. వీటిపై ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని గుర్తుచేశారు. ఇది చాలదన్నట్టుగా కాంగ్రెస్ గుర్తుపై గెలిచి టీఆర్ఎస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డితో ఓ తప్పుడు కేసు పెట్టించారని ఆరోపించారు. కొందరు వ్యక్తులు తనను కలిసి బీజేపీలో చేరితే రూ. 100 కోట్లు, కేంద్ర ప్రభుత్వ కాంట్రాక్టులు ఇస్తామంటూ ఆశజూపినట్టుగా తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి మొయినాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని, సీఎం కేసీఆర్ ఆదేశాలు, ఒత్తిడితో పోలీసులు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారని బీజేపీ నేతలు పేర్కొన్నారు.తద్వారా టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 123(4) ఉల్లంఘించారని ఆరోపించారు. మనుగోడు ఉపఎన్నికల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఎన్నికను ప్రభావితం చేసేలా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు నమోదు చేసిన తప్పుడు ఎఫ్.ఐ.ఆర్ పై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం బయటికొచ్చి ఈసీ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడారు. తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లో జరుగుతున్న ఉపఎన్నికల్లో అధికార పార్టీలు అనేక రకాలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాయని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఆరోపించారు.

ఇదంతా డ్రామా.. కుట్ర: అరుణ్ సింగ్


ఎమ్మెల్యేల కొనుగోళ్ల వ్యవహారం అంటూ టీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారం అంతా డ్రామా.. కుట్ర అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ అన్నారు. బీజేపీ తరఫున మధ్యవర్తిత్వం వహిస్తున్నారని ఆరోపిస్తున్న వ్యక్తులెవరో తమకు తెలియదని వెల్లడించారు. 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తాము సంపూర్ణ మెజారిటీతో గెలుస్తామని, అలాంటప్పుడు ఈ నలుగురిని తీసుకుని ఏం చేస్తామని ఆయన ఎదురు ప్రశ్నించారు. కేసులు, ఆడియో టేపులు అన్నీ అల్లిన కట్టుకథలేనని ఆయన కొట్టిపడేశారు. నేతల కొనుగోళ్ల సంస్కృతి తమ పార్టీలో లేదని, ఈ తరహా దుష్ప్రచారానికి తెరపడాలనే తాము ఈసీకి ఫిర్యాదు చేశామని అరుణ్ సింగ్ తెలిపారు.

## అంకూర్ పత్తి క్షేత్రస్థాయి పరిశీలన

### కంపెనీ జీఎం గోవిందస్వామి



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 28 (ప్రజాపాలన, ప్రతినిది) : ఆసిఫాబాద్ మండలంలోని తేజాపూర్ గ్రామంలో లోబడే రామచందర్ అనే రైతు చేనులో అంకూర్ కంపెనీ శుభం అనే పత్తివిత్తనం గురించి శుక్రవారం క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 300 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ జీఎం గోవిందస్వామి మాట్లాడుతూ అంకూర్ పత్తి విత్తనాలు నాణ్యమైనవని రైతుకు అధిక దిగుబడి తీసుకువచ్చే విధంగా అంకుర్ కంపెనీ విత్తనాలను రూపొందిస్తుందని అన్నారు. అంకూర్ కంపెనీ శుభం అనే వెరైటీ దగ్గర దగ్గర కాపు పెద్దపెద్ద కాయలతో బరువైన పత్తి దిగుబడి చేస్తుందని అన్నారు. ఈ విత్తనం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో టీ ఎం గంగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, రాజు, 300 మంది రైతులు పాల్గొన్నారు.

మీరు ఇల్లు / స్థలం కొనాలనుకుంటున్నారా...
లేదా అమ్మాలనుకుంటున్నారా?
అయితే ....
ఈ ప్రకటన మీకోసమే
సంప్రదించండి
8886911944

## ప్రమాదకరంగా ఒరిగిన విద్యుత్ స్తంభం.. నిర్లక్ష్యంతో విద్యుత్ అధికారులు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 28ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం,ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లో మంచాల రోడ్డు వైపుగా వెళ్లే మార్గంలో బస్ స్టాప్ వద్ద ఉన్న విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా రోడ్డుపైకి ఒరిగి ఉండడాన్ని గమనించిన స్థానికులు పలుమార్లు విద్యుత్ అధికారులకు సంప్రదించగా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో భయాందోళనలకు గురవుతున్న అటుగా వెళ్లే ప్రయాణికులు అక్కడ షాపులు నిర్వహిస్తున్న దుకాణదారులు భయంతో సముదాయాల్లో షాపులు నిర్వహిస్తున్నట్లు పూర్తిగా బహిరంగ ప్రదేశం కాకపోవడంతో రద్దీగా ఉండే ప్రాంతంలోనే ఇలాంటి సమస్య ఉన్నప్పుడు విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి సమస్యను తీర్చకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు మొద్దు నిద్ర వదిలి సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజలు ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## సుకన్య సమృద్ధి యోజన పాసు బుక్కులను పంపిణీ చేసిన కార్పొరేటర్



వేడివల్లి, అక్టోబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బడుగు, బలహీన వర్గాల కొరకు బృహత్తరమైన స్కీం సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రవేశపెట్టడం ఆనందనీయమని రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పేర్కొన్నారు. ఆడపిల్ల పుట్టిన అర్హులైన ప్రతి ఇంటిలోని ఆడ పిల్ల పుట్టినప్పటి నుండి పది సంవత్సరాల అమ్మాయి వరకు ఈ స్కీం వర్తిస్తుందని, నెలకు రూ1000 రూపాయల చొప్పున 15 సంవత్సరాలు చెల్లించినట్లయితే అమ్మాయికి 21 సంవత్సరం వచ్చేనాటికి రూ 5 లక్షలు రూపాయలు, ఎడ్యుకేషన్ లోన్స్, మొదలైనవి లభిస్తాయని తెలిపారు. రామంతాపూర్ డివిజన్ కార్యాలయంలో గత వారం కిందట సెంటర్ ను పెట్టించి డివిజన్లోని బడుగు, బలహీన వర్గాల ఆడపిల్లలకు తన జిహెచ్ఎంసి నుండి వచ్చే జీతంను నుండి 20 మంది ఆడపిల్లలకు బీమా చేయించారు. దానికి సంబంధించి పాస్ పుస్తకాలను కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, సూపరిండెంట్ ఆఫ్ పోస్టల్ డిపార్ట్మెంట్ శర్మ ముఖ్య అతిథులుగా పాల్గొని అర్హులైన వారికి పాసు పుస్తకాలను అందజేశారు. అనంత కార్పొరేటర్ మాట్లాడుతూ రామంతాపూర్లో ఎవరైనా నీరు పేద బడుగు, బలహీన వర్గాల అర్హులైన ఆడపిల్లలు తప్పకుండా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబర్పేట్ పోస్ట్ ఆఫీస్ మేనేజర్ సుభాష్ నాయక్, పుష్ప రాజ్ సింగ్, శ్రీ మనీ, జనార్ధన్, రామకృష్ణ, సురేష్, రవి, సత్తయ్య, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి: టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ



బోనకల్,అక్టోబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి: సిపిఎస్ విధానాన్నిరద్దు చేయాలని కోరుతూ ఎస్ టి ఎఫ్ ఐ పిలుపువేరకు టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో సంతకాల సేకరణను చేపట్టడం జరిగింది .ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు బి ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ, మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని దేశ వ్యాప్తంగా ఎస్ టి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతుందని ఈ సంతకాల సేకరణ పూర్తయిన తర్వాత రాష్ట్రపతి కి సంతకాలతో కూడిన మెమరాండాన్ని ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో కొన్ని రాష్ట్రాల్లో సిపిఎస్ ను రద్దు చేశాయని, అదే విధంగా దేశంలోని మిగతా రాష్ట్రాల్లో మన తెలంగాణ రాష్ట్రంలో కూడా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి జిపిఎఫ్ విధానాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నోడల్ ఆఫీసర్ చలపతిరావు సంతకం చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వర చారి, హరి ప్రసాద్, ఉపాధ్యక్షులు కంభం రమేష్, సౌభాగ్య లక్ష్మి పద్మజ, టీఎస్ యుటిఎఫ్ కార్యదర్శి గోపాలరావు ,శ్రీనివాసరావు, సురేష్, రామారావు, నాయకులు సధా బాబు, జిల్లా కోటయ్య లవకుశ తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ వారోత్సవాల వాల్ పోస్టర్ విడుదల: శ్రీరాంపూర్ జిఎం బి. సంజీవరెడ్డి



శ్రీరాంపూర్ అక్టోబర్ 28: ప్రజా పాలన :ఈనెల 31 నుండి నవంబర్ 6వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తంగా విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించనున్నామని శ్రీరాంపూర్ జిఎం బి సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయంలో అవగాహన వారోత్సవాలకు సంబంధించి వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్థలో ఎటువంటి అవినీతి జరగకుండా ఉండటానికి తీసుకోవాల్సిన చర్యలను చేపడుతుందని తెలియజేశారు. అలాగే ప్రతి ప్రతి ఒక్కరు అవినీతికి పాల్పడకుండా విధులు నిర్వహించినట్లయితే సంస్థ బాగుంటుందని ప్రతి ఉద్యోగి అవగాహన కోసం రిజల్ట్స్ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం త్యాగరాజు, డీజీఎం పర్సనల్ గోవిందరాజులు, డీజీఎం ఐఈడి చిరంజీవులు, పి ఓ.పి. కాంతారావు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ బిసి జాగృతి ఆధ్వర్యంలో నిరసన దీక్ష



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 28, ప్రజపపాలన : తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఐబి చౌరస్తాలో శాంతియుత నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి బెల్లంపల్లి చౌరస్తా లో స్థలం కేటాయించాలని, సర్దార్ సర్వాయి పాపన్న చత్రపతి శివాజీ బి పి మండల్ యాదవ్, చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ ల విగ్రహాలకు మంచిర్యాల్ పట్టణంలో మహనీయుల విగ్రహాల కు ముఖ్య కూడలులో స్థలం కేటాయించాలని తెలంగాణ బి సి జాగృతి డిమాండ్ చేస్తుందని అన్నారు. మహనీయులను విగ్రహాల కోసం స్థలం కేటాయించాలని ఎన్నో సార్లు కలెక్టర్ కు వినతిపత్రం అందించినప్పటికీ ఇంతవరకు స్పందించక పోవడంతో ఈ నిరసన దీక్షను చేపట్టాము, ఇప్పటికైనా స్పందించి స్థలాలను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బి సి జాగృతి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు మడుపు రాంప్రకాష్, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## సిఐటియు రాష్ట్ర 3వ మహాసభల పోస్టర్లు విడుదల




జన్నారం, అక్టోబర్ 28, ప్రజాపాలన: తెలంగాణ బిల్డింగ్ %ట%ఆదర్ కన్ స్ట్రక్ క్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర 3వ మహాసభలు పోస్టర్లులను మండల కేంద్రంలో విడుదల చేయడం జరిగిందని, సిఐటియు మంచిర్యాల జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం సమావేశంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక చట్టాల రక్షణ కై నవంబర్ 8,9 తేదీలలో మహబూబాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర 3వ మహాసభల పోస్టర్ విడుదల చేయడం జరిగిందని అయన పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం కొత్త స్కింలను ప్రవేశ పెట్టాలని, ఒకవేళ కార్మికులు మరణిస్తే 10లక్షలు, సహజ మరణం అయితే 3లక్షలు, పెండ్లి, ప్రసూతిలకు రూ,1లక్ష పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు వేచి ఉండు కనీస సౌకర్యాలు త్రాగునిరు, మరుగుదొడ్లు, షెడ్లు నిర్మించాలని, అదేవిధంగా వేచి ఉండు స్థలం వద్ద కార్మికులకు అందుబాటులో రూ,5/- భోజనం ఏర్పాటు చేయాలని, కార్మికుల సంక్షేమం కొరకు ఉన్న నిధులను పక్క దారి మల్లించకుండా, కార్మికుల సంక్షేమం కొరకు ఉపయోగించాలని ఇతర సమస్యలు పరిష్కారం కొరకు ఈ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. కావున కార్మికులు, అందరు ఈ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బుచ్చన్న, మండల నాయకులు కొండగొర్ల లింగన్న , తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పశుపోషణ, ఆరోగ్య రక్షణపై ప్రత్యేక దృష్టి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 28 (ప్రజాపాలన, ప్రతినిధి) : పశువుల ఆరోగ్య పరిరక్షణ, శాస్త్రీయ పోషణ పద్ధతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పాడి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్లో పశు వైద్య, సంవర్ధక శాఖ సంచాలకులు సురేష్ తో కలిసి పాడి పశువులలో "ముద్ద చర్మ వ్యాధిపై" అవగాహన తీసుకోవాల్సిన జాగ్రత్తలతో కూడిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పశు పోషణ పై పాడి రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని, పశువులలో ముద్ద చర్మ వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆవులు, గేదె జాతిలో సూక్ష్మ క్రిమి, కీటకాల ద్వారా వ్యాప్తి చెందే ముద్ధ చర్మవ్యాధి చూపినప్పుడు 2, 3, రోజులపాటు జ్వరం ఉంటుందని, శరీరంపై 2 నుండి 5 సెంటీమీటర్లు గుండ్రంగా కురుపులు వస్తాయని, కాళ్లు వాపు వచ్చే అవకాశం ఉంటుందని, పాల ఉత్పత్తిలో తగ్గుదల ఉంటుందని తెలిపారు. పశువులను 15 రోజులపాటు క్యారంటైం చేయాలని, జిమి కీటకాలు అభివృద్ధి చెందకుండా మందులు పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీని జయప్రదం చేయండి: కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి



బెల్లంపల్లి అక్టోబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి: రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రకు మద్దతుగా ఈనెల 31న చేపట్టే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడారు, రాహుల్ గాంధీ, వజ్రోత్సవ పురస్కారంలో భాగంగా కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జూడో యాత్ర తెలంగాణలో ప్రారంభం అయ్యిందని,దానికి సంఘీభావంగా బెల్లంపల్లి నియోజకవర్గంలో ఉన్న పట్టణ మరియు అన్ని మండలాలలో ఈ నెల 31న సోమవారం రోజున ఉదయం సోమగూడంలోని శిశు మందిర్ స్కూల్ గ్రౌండ్ వద్ద స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, రైల్వేస్టేషన్,కాల్ టెక్స్ మీదుగా కాంటా చౌరస్తా నుండి బజార్ ఏరియా మరియు ఐ బి, తాండూర్ ,భీమిని మండల్ నుండి, కన్నెపల్లి మండల్ నుండి నెన్నల వరకు బైక్ యాత్ర ద్వారా పర్యటించి రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రకు మద్దతు తెలిపాలని వారు కోరారు. ప్రతి ఒక్కరికి జోడోయాత్ర గురించి వివరించి చెప్పి పట్టణాల్లో, మండలాల్లో ఉన్న కార్యకర్తలను కలుపుకొని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎం, సూరిబాబు, మాజీ ఎమ్మెల్యే అమ్రాజుల శ్రీదేవి, మాజీ జెడ్పిటిసి కార్కూరి రామచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి గెల్లి జయరామ్ యాదవ్,మల్లారపు చిన్నరాజం, ఎం, శ్రీనివాస్, బండి రాము, దాసరి ప్రతాప్,బర్రె మధునయ్య,ప్రభాకర్, తిరుపతి,మెరుగు రామక్రిష్ణ,శేకర్,దుబాసి వెంకట స్వామి,మత్తమారి జగన్,రాజరత్నం,పాముల రాజలింగు,చింతల శ్రీనివాస్, భైరి శ్రీనివాస్, మేస్త్రి రాములు,బబ్లు,వినయ్. లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మతతత్వ పాలన నుంచి విముక్తి కోసం భారత్ జోడో యాత్ర: చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు



చేవెళ్ల, అక్టోబర్ 28 (ప్రజా పాలన): ఏఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ భారతదేశాన్ని ఏకతాటిపై నిలపడం కోసం చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతం కొనసాగుతుందని చేవెళ్ల నియోజకవర్గం నాయకులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. భారత్ జూడో యాత్రలో శుక్రవారం నాడు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ దేశం మతతత్వ పార్టీల చేతుల్లో బానిస కావద్దని ఉద్దేశంతో ప్రజాలందరినీ సంఘటితం చేయాలని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జూడో యాత్ర ప్రారంభించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారని ఇటు దేశంలో, రాష్ట్రంలో అవినీతి దోపిడి పాలనే కొనసాగుతుందని అన్నారు రానున్న రోజుల్లో దేశంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు మళ్ళీ ఆదరిస్తారని మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగుతుందని ప్రతి ఒక్కరూ భారత్ జూడో యాత్రలో భాగ్యసామ్యం కోసం సిద్ధం కావాలని చేవెళ్ల నియోజకవర్గం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచి నర్సింలు నాయకులు శేఖర్ రెడ్డి, సాయికుమార్ , భారత్ జొడో పాదయాత్ర లో పాల్గొన్నారు

## మిడ్ డే మిల్ వర్కర్స్ జాతి మహాసభలను జయప్రదం చేయండి



బోనకల్, అక్టోబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి: నవంబర్ 4, 5 తారీకులలో హైదరాబాదులో జరిగే మిడ్ డే మీల్స్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ వి రమ పిలుపునిచ్చారు. శుక్రవారం బోనకల్ సిఐటియు కార్యాలయంలో కుశలమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ వి రమ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 54,201 మంది 25 వేల పాఠశాలలో 24 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు భోజనం వండి పెడుతున్నారు. పెరిగిన ధరలతో పోలిస్తే కేటాయించిన బడ్జెట్ సరిపోవట్లేదని, ధరల పెరుగుదలతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ఈ మహాసభల్లో వారి సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు పిలుపునిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణపు వెంకటేశ్వర్లు ,జిల్లా నాయకులు రమ్య, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, నాయకులు గుగులోత్ నరేష్, ఎం రామనరసమ్మ ,నాగమణి, సాగర్ లక్ష్మి, మోర్ల అనసూయ తదితరులు పాల్గొన్నారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 29, అక్టోబరు 2022


## ఉక్కుకు పదును పెట్టడం ఎలా?

వాతావరణ వైపరీత్యాల ముప్పు మెడ మీద కత్తిలా భయపెడుతోంది. ఈ ప్రమాదాన్ని ఎలా ఎదుర్కోవాలనే విషయమై గత ఏడాది గ్లాస్గోలో జరిగిన కాప్ 26 (వాతావరణ మార్పుపై ఐక్యరాజ్యసమితి ఒప్పంద భాగస్వామ్య పక్షాల శిఖరాగ్ర సదస్సు)లో సంపన్న దేశాలూ అభివృద్ధి చెందుతున్న దేశాలూ సమష్టి నిర్ణయాలు తీసుకున్నాయి. పరస్పర సహకారానికి సంకల్పం చెప్పుకున్నాయి. ఏడాదికాలం గిర్రున తిరిగిపోయింది. సంకల్ప సాధనలో ప్రపంచ దేశాలు ఎక్కడున్నాయి? వాతావరణ వైపరీత్యాలు నియంత్రణలోకి రావడం లేదు. సంభవించిన ఆస్తినష్టం భారీగా ఉంది. ప్రాణనష్టం హృదయవిదారకంగా ఉంది. అత్యవసర కార్యాచరణ మందకొడిగా ఉంది. ఎందుకని? ఆసన్నమైన కాప్ 27లో దీనిపై నిష్పాక్షికంగా చర్చిస్తారా?అదలా ఉంచి ఇప్పుడు నేను భారతదేశ ఇనుము, ఉక్కు పరిశ్రమను డీకార్బోనైజ్ (శిలాజ ఇంధనాల వినియోగ ప్రక్రియను నిలిపివేయడం లేదా వాతావరణంలోకి కార్బన్ వాయువుల విడుదలను తగ్గించడం) చేయడానికి సంబంధించిన ప్రత్యామ్నాయాల గురించి విపులంగా ప్రస్తావిస్తాను. 2030 సంవత్సరం నాటికి ఉక్కు ఉత్పత్తిని మూడు రెట్లు పెంచుతూనే కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలను గణనీయంగా తగ్గించడం సాధ్యమేనని 'సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్' (సిఎస్ఇ)లో నా సహచరులు స్పష్టం చేశారు. కర్బన వాయువులను ప్రస్తుత పరిమాణం కంటే తక్కువగా విడుదల చేయగలుగుతాము, సందేహం లేదు. అయితే అందుకు ప్రణాళిక, సాంకేతికత, నిధులు అవసరం. భారత్ మరెంతో ఆర్థికాభివృద్ధిని సాధించవలసిన అవసరం ఎంతగానో ఉందనేది ఎవరూ నిరాకరించలేని వాస్తవం. భూ ఉష్ణోగ్రతల పెరుగుదలను 1.5 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే తక్కువగా ఉంచాల్సిన బాధ్యత ప్రపంచ దేశాలపై ఉంది. మరి ఈ విధ్యుక్త ధర్మాన్ని అవి సరిగా నిర్వహిస్తున్నాయా? లేదు. ఇప్పటికే ప్రపంచ కార్బన్ బడ్జెట్ (ఒక దేశం లేదా ఒక కంపెనీ నిర్దిష్టకాలంలో విడుదల చేసేందుకు నిబద్ధమైన కార్బన్ డై ఆక్సైడ్ పరిమాణ గరిష్ఠ పరిమితి) అవధి దాటిపోతోంది. ఎట్టి పరిస్థితులలోను కర్బన ఉద్గారాలను తగ్గించి తీరాల్సిందే. మరి ఆర్థికాభివృద్ధితో పాటు ఈ లక్ష్యాన్ని ఎలా సాధించగలుగుతాము?సాధించడం సాధ్యమేనని మా (సిఎస్ఇ) నివేదిక ' డీకార్బోనైజింగ్ ఇండియా: ఐరన్ అండ్ స్టీల్ సెక్టార్' చూపింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ పారిశ్రామికోత్పత్తి రంగం కర్బన ఉద్గారాలకు ప్రధాన కారణంగా ఉంది. మొత్తం హరిత గృహ వాయు ఉద్గారాలలో 7 శాతం ఇనుము, ఉక్కు పరిశ్రమలవే. మన దేశంలో ఈ రంగం వాటా 2016 నాటి సమాచారం ప్రకారం 5 శాతం.ఇనుము, ఉక్కు పారిశ్రామిక రంగంలో కర్బన ఉద్గారాలకు తగ్గింపునకు ఏమి చేయాలి? ఇదే అసలు ప్రశ్న. ముఖ్యంగా భారత్ ఏం చేయాలి? ఈ మార్పు సాకారమయ్యేందుకు ప్రపంచం ఏమి చెయ్యగలదు? ఈ రంగంలో కర్బన ఉద్గారాల కథ పలు ఇతర పారిశ్రామిక రంగాలకు భిన్నమైనదేమీ కాదు. ఉక్కు పరిశ్రమలో అగ్ని కుండాల (ఫర్నేస్)ను జ్వలింప చేసే ఇంధనం బొగ్గు, గ్యాస్, లేదా స్వచ్ఛ విద్యుత్తు. ఒక ఉక్కు ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే కర్బన వాయువుల పరిమాణం ఉత్పత్తి ప్రక్రియపై ఆధారపడి ఉంటుంది. ఒక బ్లాస్ట్ ఫర్నేస్ (ముడి ఖనిజాన్ని కరిగించే వేడిగాలి కొలిమి) ఉపయోగించి తొలుత ఇనుమును, పిదప ఒక బేసిక్ ఆక్సిజన్ ఫర్నేస్ (బిఫ్–బిఒఎఫ్) ద్వారా ఉక్కును ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ఇందుకు ముడి ఖనిజాన్ని లోహంగా మార్చేందుకు రెడ్యూసింగ్ ఏజెంట్ (ఆమ్లజని హారిణి)గా బొగ్గు అవసరమవుతుంది. ఈ కారణంగా ఉక్కు పరిశ్రమను డీకార్బోనైజ్ చేయడం కష్ట సాధ్యంగా ఉంది.ఉక్కు ఉత్పత్తికి మరో మార్గం డైరెక్ట్ రెడ్యూస్డ్ ఐరన్ (డిఆర్ఐ) లేదా స్పాంజ్ ఐరన్. ఈ పద్ధతిలో ముడి ఇనుమును ద్రవీకరింపచేయరు. అయితే బొగ్గు లేదా సహజవాయువును ఆమ్లజనిహారిణిగా ఉపయోగించి ఇనుమును సంగ్రహిస్తారు. ఆ తరువాత ఎలెక్ట్రిక్ ఆర్క్ (రెండు వేర్వేరు కర్బన ధ్రువాలను కలిపే వెలుతురు వంతెన) లేదా ఇండక్షన్ ఫర్నేస్ (విద్యుత్తు లేదా అయస్కాంత స్థితి గల వస్తువును వేరొక వస్తువుకు దగ్గరగా పెట్టి ఆ వస్తువులోకి కూడా ఆ శక్తిని ప్రవేశపెట్టడం) ద్వారా ఉక్కును తయారు చేస్తారు. బొగ్గు స్థానంలో సహజ వాయువును వినియోగించే వెసులు బాటు ఉంటుంది గనుక ఈ ఉత్పత్తి ప్రక్రియను డీ కార్బోనైజ్ చేయడం సులభం. అంతేకాకుండా ఈ ప్రక్రియలో ముడి ఇనుము స్థానంలో పూర్తిగా ఉక్కు తుక్కును ఉపయోగించుకోవచ్చు. బొగ్గు స్థానంలో సహజ వాయువు లాంటి స్వచ్ఛ ఇంధనాన్ని ఉపయోగించేందుకు ప్రభుత్వం ఒక ఏర్పాటు చేయాలి. ఉక్కు తుక్కును గరిష్ఠ స్థాయిలో ముడిపదార్థంగా ఉపయోగించడాన్ని ప్రోత్సహించాలి. ఇందుకు అంతర్జాతీయ ఆర్థిక సహాయం అవసరమవుతుంది. 2030 నాటికి కర్బన ఉద్గారాల తగ్గింపు లక్ష్యాన్ని కఠినంగా నిర్దేశించుకోవడం ద్వారా ఆ ఆర్థిక సహాయాన్ని పొందే అవకాశముంది. కర్బన వాయువులను తక్కువగా విడుదల చేసే ఉక్కు ఉత్పత్తికి అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుకోవడం సాధ్యమవుతుంది. ఇనుము ఉక్కు పరిశ్రమల నుంచి కర్బన వాయువుల విడుదలను గణనీయంగా తగ్గించడం సుసాధ్యమేనన్నది స్పష్టం. భారత్, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించుకుంటూ అభిలషణీయమైన ఆర్థికాభివృద్ధిని సాధించుకోవచ్చు. అయితే క్లైమేట్ జస్టిస్ (వాతావరణ మార్పు కష్ట నష్టాలను, ఆ సమస్య నెదుర్కొనే బాధ్యతను సమానంగా పంచుకోవడం) అనివార్యతను సంపన్న దేశాలు అంగీకరించి, ఈ పారిశ్రామిక రంగంలో మార్పులు సాధించేందుకు అవసరమైన నిధులు, సాంకేతికతలను సమకూర్చుతాయా అనేది మన ముందున్న ప్రశ్న. ఈ అంశాన్నే నవంబర్‌లో ఈజిప్ట్‌లో జరగనున్న కాప్ 27 చర్చించాలి.

## రాజ్యాధికారమే ఈనాటి బహుజనుల కర్తవ్యం

డా॥బి.ఆర్.అంబేద్కర్ కుల నిర్మూలనా సిద్ధాంతమే ఈనాటి పార్టీలకు ఎజెండా కావాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో అనేక కులాలు, ఉపకులాలు మనుగడలో ఉన్నాయి. అవి నామవాచకాలుగా ఉన్నాయి. కానీ వారి జీవన విధానంలో మాత్రం మార్పు వచ్చింది. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక విద్యా వ్యవస్థల్లో దళిత బహుజన మైనార్టీల్లో తీవ్రమైన మార్పు వచ్చింది కానీ, వారు కూడా కులాన్ని వదిలిపెట్టలేదు. అగ్రవర్ణాలు తమ కుల వృత్తుల నుండి ఎప్పుడో బైటపడి వ్యవసాయ పారిశ్రామీకరణలోకి, పెట్టుబడిదారి సామ్రాజ్యవాద జీవనంలోకి ప్రవేశించారు. అయినా తమ కుల స్వభావాన్ని, మతరీతిని కొన్ని ప్రయోజనాల కోసం కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా రాజ్యాధికార ప్రయోజనం కోసం ఈ కులాన్ని కొనసాగిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కమ్మ, రెలు విడతలు విడతలుగా రాజ్యాధికారంలో కొనసాగుతున్నారు. నిజానికి వీరికి రాజ్యాధికార భావనగాని, ప్రవర్తన కాని లేదు. అలాగే తెలంగాణలో వెలమలు, రెడ్లు రాజ్యాధికార వ్యసనంలో వున్నారు. కాని వారికి రాజకీయ వ్యక్తిత్వం లేదు. రాజ్యాధికారంలో ప్రధానమైన అంశం సమాజంలో వున్న, అన్ని శ్రేణులకు భూవసతి, హక్కుల సమానత్వం, మత ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాలు తప్పని సరిగా వుండాలి.వ్యవసాయ భూమిని విస్తరించకుండా, భూమి పంపకాన్ని జరపకుండా, పరిశ్రమల్లో వాటా ఇవ్వకుండా, ఉద్యోగ వసతిని విస్తృతం చేయకుండా, తమ కులాధిపత్య, మతాధిపత్య భావజాలాలతో దళిత బహుజన, మైనార్టీలను మోసగిస్తూ అగ్రకులాలు రాజ్యం పాలిస్తున్నాయి. ఈనాడు అంబేద్కర్ వంటి నిజాయితీ పరుడైన రాజకీయవేత్త మనకు కనిపించడు. చంద్రబాబు మాది కమ్మకుల సామ్రాజ్యం అంటున్నాడు. జగన్ మోహన్ రెడ్డి మాది రెడ్ల ఆధిపత్యంలో ఉన్న సామాజిక న్యాయం అంటున్నాడు. కె.సి.ఆర్. మాది వెలమ కుటుంబ రాజ్యం అంటున్నాడు. మోడీ అయితే నేను నాది మతవాద కుల విభజనవాద రాజకీయం అంటున్నాడు. భారతీయంతలోని కులాధిక్యత, వివక్షత ఎలా ఉంటుందంటే ఆహార్యంలో అంతా మోడరైజేషన్ మెదడులో అంతరాల కల్మషం సంధ్యా వందనాల తాలూకు దోసిళ్ళ గురించి చెబుతూ.. ''చరిత్రను దోసిళ్ళు సృష్టించలేవు. పిడికిళ్ళు సృష్టిస్తాయి. నిర్భాగ్యానికి, భాగ్యానికి యుద్ధం అనివార్యమే అని స్పష్టం చేస్తాడు కవి. భారతదేశంలో రాజకీయ నాటకం జరుగుతుంది. బ్యాంకులను దోచిన దొంగలను రక్షిస్తారు. పేదల ఇళ్ళు జప్తు చేస్తారు. జాతీయ భావాలు ప్రకటిస్తారు. కులాన్ని కుటుంబానికి ఆస్తులతో, ఆధిపత్యంతో విస్తృతం అవ్వాలని చూస్తారు. మత్తు మందులతో యువతను ముంచేస్తారు. ఉద్యోగ ప్రకటనా భ్రమ కల్పిస్తారు. అవినీతి ఊబిలో కూరుకుపోతారు. నీతివాక్యులు వల్లిస్తారు. అంతర్గతంగా కులం కేబినెట్లు పెట్టుకుంటారు. గ్రంథాలయాలు నిర్మించరు. దేవాలయ నిర్మాణాలకు కోట్లు కేటాయిస్తారు. రోజుకొక వేషం ధరిస్తారు. విదేశీ ఆహారం స్వీకరిస్తారు. మతోన్మాద భావాలు రెచ్చగొడతారు. దళిత గిరిజనులకు కుర్చీ ఇస్తారు. తమ రాజ్యాన్ని వారి నెత్తి మీద కూర్చొని కొనసాగిస్తారు.చంద్రబాబు దళిత భూములను 'నీరు –చెట్టు' పేరుతో సొంత కులానికి ధారాదత్తం చేశాడు. మూడు జిల్లాల కులాన్ని రాజ్యాధికారంలోకి తెచ్చాడు. బి.సి.ల జనాభా వున్న సీట్లన్నీ తన సొంత కులాలవారికి ఇచ్చాడు. ఉదాహరణకు గుంటూరు జిల్లాలోని పొన్నూరు, తెనాలి, ప్రత్తిపాడు, మాచెర్ల, చిలకలూరిపేట, ఇవన్నీ దళిత బహుజనుల జనాభా ఎక్కువ వున్న నియోజకవర్గాలు. చంద్రబాబు తన కులం వారికే సీట్లు అప్పుడు ఇచ్చాడు. అదే మార్గంలో జగన్, చీరాల బి.సి.సీటు కాపులకిచ్చాడు. బాపట్ల దళిత క్రైస్తవుల సీటు బ్రాహ్మణులకిచ్చాడు. పొన్నూరు బహుజనులు ఎక్కువున్న సీటు కాపులకిచ్చాడు. విజయవాడ 1,2 దళిత, మస్లిమ్‌ల సీట్లు అవి బ్రాహ్మణ, వైశ్యులకిచ్చాడు. ఆచంట శెట్టి బలిజ సీటు క్షత్రియులకిచ్చాడు. బొత్సా సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావుల వంటి వారు బిసిల్లో ఆస్తిపరులు. ఆధిపత్య కులాల పంచన చేరిన వారు. ఉత్తరాంధ్రలో వారి పెత్తనమే కొనసాగుతుంది. 51% రెడ్ల సీట్లలో 30% బి.సి. జనాభా ఎక్కువ ఉన్న నియోజకవర్గాలు అవి. చంద్రబాబు మార్గంలోనే వై.యస్.జగన్ సీట్ల కేటాయింపు వుంది. బి.సి.లు సగం సమాజం అన్నపుడు 175 సీట్లలో కనీసం 70 సీట్లు వారికి రావాల్సివుంది. రాజ్యాధికారం అనేది సీట్లు ఇవ్వడం ద్వారానే కాదు. ఆర్థిక స్వామ్యం కూడా ఇవ్వాల్సి వుంది. ముఖ్యమంత్రులుగా, బి.సి.లను, ఎస్.సి.లను ప్రకటించాల్సి వుంది. రేవంత్ రెడ్డి మా రెడ్లదే రాజకీయం అంటున్నాడు. అది కులాధిపత్యంతో అనే మాట. అసలు 'రెడ్డి' అంటే అర్థం ఏమిటి? అది ఒక బిరుదులాంటిది. కులనామం కాదు. 'రట్ట' అనే పదం నుండి రెడ్డి పదం వచ్చింది. దామోదర సంజీవయ్యలాగా ఏ రెడ్డి పాలించాడు? ఎక్కువ మంది రెడ్డి పాలకులు అవినీతిపరులే కదా! ఒకరు మతాన్ని ఒకరు కులాన్ని రెచ్చగొడుతూ రాజ్యం చేస్తున్నారు. అన్ని కులాల్లో కుల నిర్మూలనా భావం వున్నవారు లౌకిక భావజలం వున్నవారు ఉంటారు. ఆజన్మాంతం మేమే ముఖ్యమంత్రులుగా ఉంటామనడం ప్రజాస్వామ్య రాజకీయ స్లోగనేనా! నిజానికి కమ్మ, రెడ్డి, వెలమ రాజ్యాల్లో దళిత బహుజనులను తాగుడులో ముంచి లేపుతున్నారు. ప్రజల బలహీనతల మీద చేసే రాజ్యంలో సామాజిక న్యాయం సామాజిక ధర్మం ఎక్కడ నుండి వస్తుంది? అన్ని పర్యాటక కేంద్రాల్లో రిసార్టులు పెట్టారు. యువత వినోదంలో మునిగి తేలుతుంది. గంజాయి విస్తరిస్తుంది. ఇళ్ళల్లో వుండే క్రోటన్ మొక్కల్లో గంజాయి మొక్కల్ని పెంచుతున్నారు. ప్రజల బలహీనతలను కొల్లగొట్టటానికి ప్రయత్నిస్తున్నారు. నిజానికి కులం అనేది ఉపరితలంలో వున్నది. అందుకే అంబేద్కర్ భారతదేశం అంతా వర్ణసంకరమే అని ఇలా వర్ణించాడు. ''కులవ్యవస్థ, రక్త స్వచ్ఛతను నిలుపుకోవడానికిగాని, వివిధ జాతుల సమ్మిశ్రమాన్ని నిరోధించడానికి గాని ఏర్పరచబడిందనడంలో సత్యం లేదు. నిజానికి ఇండియాలో రకరకాల జాతులు రక్తపరంగాను, సంస్కృతీ పరంగాను ఒకదానితో ఒకటి సమ్మిళితం అయిన తరువాతనే కులవ్యవస్థ ఉనికిలోకి వచ్చింది. వివిధ కులాల నడుమ ఉండే భేదాలను, వివిధ జాతులుగా భావించడం వాస్తవ సత్యాలను చీల్చిచెండాడడమే, పంజాబులోని బ్రాహ్మణుడికీ, మద్రాసులోని బ్రాహ్మణుడికీ జాతి సంబంధం (రక్త సామరస్యం) ఏముంది? బెంగాలులోని అస్పృశ్యులకీ, మద్రాసులోని అస్పృశ్యులకి జాతి సంబంధం ఏముంది? అలాగే, పంజాబులోని బ్రాహ్మణుడికీ అదే పంజాబులోని చర్మకారుడికీ (మాదిగకూ) జాతి భేదం ఏముంది? అదే విధంగా మద్రాసులోని బ్రాహ్మణుడూ, అదే మద్రాసులోని పెరియా (మాల కులస్థుడూ) ఒకే జాతికి చెందినవారే. కుల వ్యవస్థ మనుష్యులను జాతి రీత్యా విభజించడం లేదు. అది ఒకే జాతిలోని ప్రజలను సాంఘికంగా విభజిస్తున్నది.లేని కులాన్ని ఉన్నట్లు చూపించి మోసగిస్తున్నారు. కుల నిర్మూలన వైపు సామాజిక జీవనం నడుస్తున్నపుడు కూడా కులాధిపత్య రాజ్యాధిపత్యం కోసం కులాన్ని ప్రచారం చేస్తున్నారు. రెడ్లు, కమ్మలు, వెలమలు, క్షత్రియులు ఎక్కువమంది పెట్టుబడి దారులుగా, కాంట్రాక్టర్లుగా ఇతరదేశవాసులుగా జీవిస్తున్నారు. వారిది ప్రపంచీకరణలో వున్న అత్యున్నత వినోదభరిత జీవితం. బ్రాహ్మణ, బనియా, కాయస్తుల్లో ఎక్కువ మంది కులేతరమైన విలాసవంతమైన జీవితం జీవిస్తున్నారు.భారతదేశ రాజకీయాలలో కులాధిపత్య, మతాధిపత్య భావనలు దేశానికి వేలుచేయవు. సంపద కొంతమంది దగ్గరే పోగుపడితే దళిత బహుజన మైనార్టీలకు జీవన సంక్షోభం వస్తుంది. ప్రభుత్వాలు జీవించటం మీద ఆశను కల్గించాలి గాని, జీవితం మీద నిరాసక్తత కల్గించకూడదు. "మేము కొద్ది మందిమే రాజ్యాన్ని పాలిస్తాం. మీరు మాకు రాజకీయ బానిసలుగా ఉండండి" అనటం ఎంతవరకు సబబు. కుల రహిత, వర్గ రహిత సమాజాన్ని నిర్మించుకోవటానికి ఈ ఆధిపత్య భావాలు అనవసరం. ఈనాడు దళిత బహుజన మైనార్టీలకు నిజమైన రాజ్యాధికారం కావాలి. ఇది వారి అంటే రెడ్డి, కమ్మ, వెలమ, బ్రాహ్మణ, బనియా వంటి ఆధిపత్యాల పార్టిలతో ఈ రాజ్యాధికారం రాదు. తప్పక బహుజన దళిత మైనార్టీలు అంబేద్కర్, ఫూలే భావజాలం ఎప్పటికప్పుడు ఆధునిక భావాలతో, లౌకిక వాద భావజాల పునాదుల మీద రాజ్యాధికారం నిర్మించుకోగల్గాలి. అందుకు ఓటు ఇతరులకు అమ్ముకునే స్వభావాన్ని మానివేయాలి. రాజకీయ బానిసత్వం అది వ్యసనం అయిపోతూవుంది. అంబేద్కర్ రాజ్యాధికారమే ప్రధానమైన కీ (తాళం) అని చెప్పారు. తాళం ఇతరుల చేతికి ఇచ్చి మనం వారి భజన చేస్తే అంబేద్కర్ కోరుకున్న కుల నిర్మూలనా, సామాజిక సమానత్వం ఏర్పడదు. ప్రత్యామ్నాయ రాజకీయ నిర్మాణం కోసం దళిత బహుజన మైనార్టీలు అందరు పోరాడాల్సిన సందర్భం ఇది.అప్పుడు బహుజనులకు రాజ్యాధికారం సాధ్యం అవుతుంది. కుల నిర్మూలనా అంబేద్కర్ భావనే రాజ్యాధికారానికి సిద్ధాంత భూమిక అవుతుంది. భూమి పంపకం జరగకుండా కుల భూస్వామ్యాల పెత్తనం ముగియదు. కులరహితంగా పేదలు అందరు రాజ్యాధికారం కోసం పోరాడటమే ఈనాటి చారిత్రక కర్తవ్యం.




డా॥ కత్తి పద్మారావు

సామాజిక, రాజకీయ నాయకుడు

9849741695


## అమెరికా మాయ!

ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన దేశం అంటూ పాకిస్థాన్‌ను అమెరికా అధ్యక్షుడు బైడెన్ అభివర్ణించిన నాలుగురోజుల్లోనే, దాదాపు నాలుగేళ్ళ తరువాత ఎఫ్ఎటీఎఫ్ గ్రే లిస్టునుంచి పాకిస్థాన్ బయటపడిపోయింది. ఉగ్రవాదులకు నిధుల సమకూర్చడం, మనీలాండరింగ్ వంటి నేరాలను అరికట్టకుండా ఉగ్రవాదానికి ఇతోధికంగా తోడ్పటం వంటి చర్యల వల్ల 'ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్' ఆంక్షల్లో ఉంటూ, అంతర్జాతీయంగా ఎటువంటి ఆర్థిక సహాయం అందని స్థితిలో పాకిస్థాన్ మిగిలిపోయిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ గ్రే లిస్టునుంచి బయటకు వచ్చిందంటే, పాకిస్థాన్ సంతృప్తికరమైన స్థాయిలో ఉగ్రవాద వ్యతిరేక చర్యలు తీసుకుందని అగ్రరాజ్యం విశ్వసించినట్టే. అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి పోతాయని ఒకపక్క అంటూనే, పాకిస్థాన్‌ను కాపాడుకురావడం అమెరికాకు కొత్తేమీ కాదు.బైడెన్ వ్యాఖ్యలకు కొద్దివారాల ముందే, పాకిస్థాన్‌కు తాను సరఫరా చేస్తున్న ఎఫ్ 16 విమానాల సామర్థ్యాన్ని మరింత పెంచే పేరిట ఓ నలభైఐదుకోట్ల డాలర్ల ఆర్థిక సహాయాన్ని అమెరికా ప్రకటించింది. యుద్ధ విమానాల మరమ్మతు, విడిభాగాల సరఫరా, అత్యాధునిక సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్‌తో వాటిని బలోపేతం చేసేందుకు ఈ సహాయం ఉపకరిస్తుంది. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం మీద భారతదేశం ఆందోళన వ్యక్తం చేసినప్పుడు, ఈ యుద్ధవిమానాలను ఉగ్రవాదంపై పోరాటానికే పాకిస్థాన్ వాడుతుందని అమెరికా సమాధానం చెప్పింది. ఈ విమానాలను అమ్ముతున్నప్పుడు, మిగతా ప్రపంచాన్ని మోసం చేయడానికి విధించిన నిబంధనే తప్ప, దానిని పాకిస్థాన్ ఎన్నడూ పాటించలేదు. భారత విదేశాంగమంత్రి జయశంకర్ పదిరోజుల అమెరికా పర్యటన సందర్భంలో ఎవరిని వెర్రివాళ్లను చేస్తున్నారంటూ దీనిపై ఘాటుగా స్పందించారు కూడా. ఏ దేశమైనా ఎఫ్ 16 వంటి అగ్రస్థాయి యుద్ధవిమానాలను ఎందుకు వినియోగిస్తుందో అందరికీ తెలిసినా, ఇటువంటి మాయమాటలు చెప్పడం అమెరికాకే చెల్లుతుందని అన్నారాయన. అమెరికా పాకిస్థాన్ సంబంధాలు ఉభయదేశాలకూ పూర్తిగా ఉపకరించని రీతిలో ఉంటాయన్నారు ఆయన. తాలిబాన్, హక్కానీ నెట్ వర్క్ వంటి సంస్థలకు సహాయపడుతున్నదంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ పాకిస్థాన్‌కు సైనిక సాయాన్ని నిలిపివేస్తే, బైడెన్ ఇప్పుడు దానిని రద్దుచేసి, ఉగ్రవాదంమీద పోరుకే ఈ సాయం అని చెబుతున్నారు. జయశంకర్ వ్యాఖ్యల నేపథ్యంలో, భారత్, పాకిస్థాన్‌లు రెండూ తమకు మిత్రదేశాలేననీ, వేర్వేరు ప్రాతిపదికలమీద ఈ రెండు దేశాలతోనూ తమ మైత్రి కొనసాగుతూ ఉంటుందని అమెరికా తేల్చేసిన విషయం తెలిసిందే. ఎఫ్ 16 విమానాలవల్ల పాకిస్థాన్ యుద్ధ బలం పెరుగుతుందన్న విషయం అమెరికాకు తెలుసు. ఇటీవలి కాలంలోనే, బాలాకోట్ దాడుల నేపథ్యంలో, వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ పాకిస్థాన్ కు చిక్కినప్పుడు ఎఫ్ 16కు ధీటైన జవాబు ఇవ్వగలిగే రాఫెల్ వంటి యుద్ధవిమానాలు మనకూ ఉండివుంటే బాగుండేదని ప్రధాని వ్యాఖ్యానించారు కూడా.పాకిస్థాన్ ను గ్రే లిస్టులో చేర్చడానికి, 2018 నుంచి అందులోనే కొనసాగడానికీ భారతదేశం ఒత్తిడి ఒక కారణం. ఇప్పుడు అది బయటకు రావడం వెనుక అమెరికా చొరవ లేదని ఎవరూ అనుకోరు. అమెరికా వ్యతిరేకి ఇమ్రాన్ ఖాన్ అక్కడ తిరిగి అధికారంలోకి వచ్చే సూచనలు కనిపిస్తున్న నేపథ్యంలో ఆయనపై ఎన్నికల సంఘం వేటువేసిన



విషయం తెలిసిందే. ప్రస్తుత ప్రభుత్వం తీవ్ర ఆర్థిక కష్టాలతో మరింత అప్రదిష్టపాలవుతున్న స్థితిలో, అంతర్జాతీయ ఆర్థిక సంస్థల సహాయానికి ఎఫ్ఏటీఎఫ్ నిర్ణయం వీలుకల్పిస్తుంది. ఎఫ్ఏటీఎఫ్ సమావేశాలకు ముందు లష్కరే తోయిబా అధినేత హాఫీజ్ సయీద్, ముంబై దాడుల ప్రధాన బాధ్యుడు సాజిద్ మీర్ వంటివారి అరెస్టులు చూపించి, జాబితానుంచి బయటకు వచ్చినా ఉగ్రవాదాన్ని నిరోధించే విషయంలో పాక్ సంకల్పబలం ఏపాటిదో దాని చరిత్రే చెబుతున్నది. ప్రస్తుతానికి సుషుప్తావస్థలో ఉన్న అనేక ఉగ్రవాద సంస్థలు అక్కడ ఉన్నందున, భారతదేశం ప్రపంచ వేదికలమీద తన ఒత్తిడి కొనసాగించక తప్పదు. గ్రే లిస్టునుంచి పాకిస్థాన్ బయటకు రావడం, ఆ దేశానికి అమెరికా తిరిగి సైనిక సాయం ఆరంభించడం, భారత్ అమెరికా సంబంధాల్లో పెద్ద అపశ్రుతి.

## ప్రతి ప్రాథమిక విద్యార్థి ఎల్ఎస్ఆర్ డబ్ల్యు లో రాణించాలి: వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 28 అక్టోబర్ ప్రజా పాలన : ప్రాథమిక పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి ఎల్ఎస్ఆర్ డబ్ల్యు ( లిజనింగ్ స్పీకింగ్ రీడింగ్ రైటింగ్ ) చతుర్థాంశాలలో రాణించే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల సూచించారు. శుక్రవారం దోమ మండలం శివారెడ్డి పల్లి గ్రామంలో (ఎఫ్ ఎల్ ఎన్) తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు రెగ్యులర్ గా చెబుతున్న పాఠాలతో పాటు చదువులో వెనుకబడి ఉన్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించి విద్యా ప్రమాణాలను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులందరూ ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేటట్లు చూడాలన్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా తమ విధులకు సక్రమంగా హాజరు కావాలని అన్నారు. ఉపాధ్యాయులు ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా తమ స్వంత పిల్లలవలే చూసుకొని మంచి విద్యను అందించి వారి భవిష్యత్తును మెరుగుపరచాలని సూచించారు. ఇదే పాఠశాలకు తిరిగి వస్తానని అన్నారు. విద్యార్జనలో వెనుకబడి ఉన్న విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని స్పష్టం చేశారు. లేకుంటే చర్యలు తప్పవని కలెక్టర్ ఉపాధ్యాయులను హెచ్చరించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో ఆంగ్లంలో చదవడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలను కూడికలు తీసివేతలు గుణకారం భాగహారం చేయించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మన బడి పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్వహించి వారంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలు గుడితో సమానమని మన ఊరు మన బడి కింద అన్ని పనులు చేపట్టి అందంగా తీర్చి దిద్దాలన్నారు. రోజు వారిగా చేపట్టే పనుల ఫోటోలను తన వాట్సాప్ కు పంపించాలన్నారు. ఫస్ట్ నవంబర్ నుండి పాఠశాలకు కలరింగ్ పనులు చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. చేపట్టిన పనులకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణ స్థలాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలను కూడా ఈ సందర్భంగా పరిశీలించడం జరిగింది. ఈసారి నిర్వహించే హరితహారం కు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మొక్కలకు ప్రతి రోజు నీరు పోసి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కృష్ణన్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, మండల విద్యాశాఖ అధికారి హరీష్ చంద్ర, ఇరిగేషన్ డి ఈ పార్థసారథి, ఏ ఇ సిద్ధార్థ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహులు, సర్పంచ్ నరేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యం: 6వ వార్డు కౌన్సిలర్ చందర్ నాయక్





వికారాబాద్ బ్యూరో 28 అక్టోబర్ ప్రజాపాలన : బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని వికారాబాద్ మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ చందర్ నాయక్ అన్నారు. శుక్రవారం చైల్డ్ లైన్ 1098 ఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని జడ్పిహెచ్ఎస్ వెంకటపూర్ తండా పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివాహాలు, బాలల రక్షణ, సంరక్షణ ,జెండర్, ఫోక్సో యాక్ట్, చైల్డ్ లైన్ సర్వీస్ ల గురించి అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... బడి బయట ఉన్న పిల్లలందరినీ బడిలో చేర్పించడంతోపాటు ,వారికి తరగతికి తగ్గ బోధన జరగాలని కోరారు. బాలలను లైంగిక వేధింపులకు గురి చేయకుండా వారికి రక్షణ, సంరక్షణ అందించవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. బాలలకు ఎలాంటి సమస్యలు ఉన్న 1098 కు ఫోన్ చేయాలని కోరారు. అనంతరం బాలలకు స్కూల్ యూనిఫారలు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ రాజు నాయక్, ప్రధానోపాధ్యాయులు వీర కాంతం, చైల్డ్ లైన్ కౌన్సిలర్ రామేశ్వర్ ,టీమ్ మెంబర్ దేవ కుమారి, ఉపాధ్యాయులు , పిల్లలు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీ పరిధిలోపరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి: మున్సిపల్ చైర్మన్ మొండితోక లత



మధిర ఫిబ్రవరి 15 (ప్రజా పాలన ప్రతినిధి) ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత కమిషనర్ అంబటి రమాదేవి కోరారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 13 మరియు 17 వార్డుల్లో వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి సీజనల్ వ్యాధులు దరి చేరవన్నారు. రహదారులపై చెత్త వేయవద్దని మున్సిపాలిటీకి సంబంధించిన చెత్త బండి వచ్చినప్పుడు ప్రజలు చెత్త వేయాలన్నారు. రహదారులపై చెత్త వేస్తే జరిమానా విధిస్తామని వారు తెలిపారు. మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు అందరూ సహకరించాలని వారు కోరారు. ప్రజలు పాలకమండలి సహకారంతో మధిర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### అంబరాన్ని అంటిన పొంగులేటి జన్మదిన వేడుకలు..



పాలేరు అక్టోబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి: నేలకొండపల్లి పొట్టి శ్రీరాములు సెంటర్లో రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జన్మదిన వేడుకలను. ఎంతో ఘనంగా నిర్వహించారు. వంగవీటి రవి, వాక శ్రీనాథ్, ఆధ్వర్యంలోకేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. బాణాసంచాతో ఘనంగా సంబరాలు నిర్వహించారు. శ్రీనివాస్ రెడ్డి, పుట్టినరోజును పురస్కరించుకొని పలుచోట్ల రక్తదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోచెరువు స్వర్ణ, నెల్లూరి భద్రయ్య, గంజీకుంట్ల వెంకన్న, కొర్లకుంట నాగేశ్వరరావు, జాన్ రెడ్డి, దుర్గారావు, కడియాల నరేష్,గండికోట సుబ్రహ్మణ్యం, కాసాని నాగేశ్వరరావు, చింతనిప్పు సైదులు, బట్ట పోతుల కిరణ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 28 ప్రజాపాలన ప్రతినిధి: బాధిత కుటుంబానికి ప్రభుత్వము అన్నీ రకాలుగా ఆదుకోవాలని వైయస్సార్ టిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఇటికల సుగుణ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బుదవారం రాత్రి అంబోత్ తండా గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన బాలుడి కార్తీక్ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునుగోడు ఎలక్షన్ సందర్భంగా బిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వచ్చిన బస్సు తిరిగి వెళుతుండగా బస్సులో ఉన్న టిఆర్ఎస్ కార్యకర్తలు మద్యం సేవించి బస్సు డ్రైవరు అదుపుతప్పి మంచాల గ్రామంలో అమృత్ తండాకు చెందిన బాలుని ఢీకొని ఆ బాలుడు కార్తీక్ అక్కడిక్కడే మృతి చెందాడు ఆ బాలునికి కుంభానికి 20 లక్షల ఎక్స్గ్రేషన్ ప్రభుత్వం అందించాలని లేనియెడల ప్రభుత్వంపై న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాంఅని హెచ్చరించారు.

### వాహనదారులు వెంటనే పెండింగ్ చలానాలు క్లియర్ చేసుకోండి అశ్వాపురం పోలీస్ వారి విజ్ఞప్తి




అశ్వాపురం (ప్రజా పాలన.): అశ్వాపురం మండలంలోని వాహనదారుడు మీ వాహనాలపై పెండింగ్ చలానాస్ క్లియర్ చేసుకోండి లేని ఎడల మీ వాహనాలు సీజ్ చేయబడును.మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని . వాహనదారులు వారి వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడిప రాదని .అలా నడిపిన యెడల అట్టి వాహనాలను చట్ట పరంగా సీజ్ చేయబడతాయనిన. కావున పోలీస్ వారికి ఆటంకం కలగజేయకుండా ప్రతి వాహనదారులు అశ్వాపురం పోలీస్ వారికి సహకరించాలని సీఐ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. వాహనంపై పెండింగ్ చలానస్ ఉన్నాయో లేవో చూసుకునే విధానం- గూగుల్ లోకి వెళ్లి"ఈ" చలానా అని టైప్ చేసిన తరువత చలానా ఎంట్రీ చేస్తే చలానాలు"ఉన్నాయో లేదో తెలుస్తుందని వారు అన్నారు. పెండింగ్ చలనాలు త్వరగా తిన మీ సేవలో గాని ఆన్లైన్లో గాని కట్టాలని అంతేకాకుండా హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయవద్దని వారి ఈ సందర్భంగా తెలియజేశారు.

### గ్రామాలు ,పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత



బూర్గంపాడు (ప్రజా పాలన.) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో 4వ రోజు అనునిత్యం ప్రజలకు కొరకు కార్యక్రమంలో భాగంగా సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగర్, పుల్లయ్య క్యాంపు, పాలకేంద్రం, ఏరియాలలో... బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ,విస్తృతంగా పర్యటించారు . ఉదయం 6: ల నుంచి కాలనీలలో పర్యటించి పలు సమస్యలను ప్రజల ద్వారా గుర్తించారు. ముఖ్యంగా త్రాగునీరు, డ్రైనేజీ, రహదారులు ,విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, ప్రజలు జెడ్పిటిసి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారం దిశగా సంబంధిత అధికారులతో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడారు సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూపినపాక నియోజకవర్గలోని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారని, నియోజవర్గంలో మిగిలిపోయినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను శ్రీ రేగా కాంతారావు కృషితో , కోట్లాది రూపాయల నిధులు మంజూరు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారన్నారు., వారి సహకారంతో అనేక గ్రామాలకు సిసి రోడ్లు, బీటి రోడ్ల నిర్మాణం, కల్వర్టులు బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజల దగ్గరికి వెళ్లి వారితో కాసేపు ముచ్చటించామని వారి నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మగా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి అడిగి తెలుసుకున్నాము., గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు సహకారంతో పరిష్కరిస్తామని ఆమె అన్నారు., ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించి భవిష్యత్తు కాలంలో ఎలాంటి సమస్యలు లేకుండా సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజల అభివృద్ధి కోసమే నిరంతరం పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని ఆమె అన్నారు. గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని మిషన్ భగీరథ ద్వారా తాగునీరు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. రైతుబంధు, రైతు బీమా, లాంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. భారతదేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సారపాక బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, పినపాక నియోజకవర్గ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచందర్, సారపాక టౌన్ యూత్ ప్రెసిడెంట్ కొమ్ము లక్ష్మీ చైతన్య రెడ్డి, కార్యదర్శి భూక్య చిరంజీవి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెజ్జంకి కనకాచారి, చుక్కపల్లి బాలాజీ, మాజీ ఎంపీటీసీ వెంకటరమణ, చట్టి ఆంజనేయులు, నక్క రమాదేవి, కర్రీ కోటేశ్వరరావు, కర్రీ నాగ, బి. సాయిబాబా, అరుణ్ ప్రసాద్, యువజన నాయకులు భూక్య కృష్ణ, ములకలపల్లి ప్రసాద్, రాయల నరేంద్ర, జీనుగు దాసు, గొడ్ల రాజు, ఏసుపాక ఈశ్వర, సోను, చెలికాని శివరామకృష్ణ, చింతా పృధ్వి, భూక్య బాలరాజు, భూక్య రవి, ప్రేమ్, రాజేష్, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని ఆల్ ఇండియా అంబెడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా ప్లకార్డులు ప్రదర్శన



శంకరపట్నం అక్టోబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి:నూతన పార్లమెంట్ భవనానికి రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ పేరు పెట్టాలని శుక్రవారం నాడు శంకరపట్న మండల కేంద్రం లోని అంబెడ్కర్ విగ్రహం వద్ద ఆల్ ఇండియా అంబెడ్కర్ యువజన సంఘం శంకరపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో ప్లాకార్డులు పట్టుకుని డిమాండ్ చేసారు పార్లమెంట్ భవనానికి అంబెడ్కర్ పేరు పెట్టేలా కేంద్రం ప్రభుత్వం పై ప్రతి పక్షాలు ఒత్తిడి తీసుకురావాలని సంఘం విజ్ఞప్తి చేసింది భారత కరెన్సీ పై అంబేద్కర్ చిత్ర పటాన్ని ముద్రించాలని వారు కేంద్రప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు.ఎస్సి , ఎస్టి , బీసీ, మైనార్టీలు ఐక్యత వర్ధిల్లాలి అంబెడ్కర్ ఆశయా సాధన కృషి చేస్తామని వారు నినాదాలు చేశారు ఈ ధర్నా అనంతరం శంకరపట్నం మండల తహసీల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గరిగే ప్రభాకర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొట్టే అర్జున్ ,దేవునూరి కుమారస్వామి నాయకులు ఉపసర్పంచ్ బోడ సంపత్, కాలేషా సంజివులు, బూర్ల వెంకటేష్, గోదారి లక్ష్మణ్ ఎల్కపల్లి అంజి, ఇజ్జిగిరి మల్లేష్, కుమార్, కాశి ఇసాక్, తదితరులు పాల్గొన్నారు

### టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ నేతలపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

**రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మునుకుంట్ల సంతోష్ కుమార్ గౌడ్**



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 28ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోమీడియా సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మునికుంట్ల సంతోష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న అదరణ చూసి టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డిరంగారెడ్డి పై పార్టీ మారుతున్నట్లు దుష్ప్రచారం చెయడం నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రకటించడంవిడ్డూరంగా ఉందని వారు ఎద్దేవా చేశారు.మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ ఓటమి భయం వెంటాడుతుంది అందుకే ఇతర పార్టీలపై పడి పై నిందలు వేస్తూ కాంగ్రెస్ పార్టీని బలహీనపరచాలని చూస్తుందన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రంలోటిఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లాయని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రతో తెలంగాణలో పార్టీ మరింత పుంజుకోవడంతో తికమక గురైన కెసిఆర్ అలాగే వారి ఎమ్మెల్యేలు మంత్రులు మునుగోడులో కార్యకర్తల స్థాయిలో ప్రచారం చేయడంతోనే మునుగోడులో ఓటమిని కేసీఆర్ ఒప్పుకున్నట్లు అయిందన్నారు. ఇప్పటికైనా ఇతర పార్టీలపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హెచ్చరించారు.

### అంగన్వాడీ టీచర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్ డిమాండ్



అశ్వాపురం (ప్రజా పాలన.) :పెండింగ్ లో ఉన్న ఆరోగ్యలక్ష్మి గ్యాస్ ఈవెంట్ బిల్లులు మంజూరు చెయ్యాలని ,లబ్ధిదారులకు సరఫరా చెయ్యాల్సిన కోడిగుడ్ల పంపిణి లో అలసత్వం ప్రదర్శిస్తున్న గుత్తేదరు పై చర్యలు తీసుకోవాలని 8 నెలలు గా పెండింగ్ లో ఉన్న అంగన్వాడీ సెంటర్ ల సమస్య లు పరిష్కరించాలని, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వెర్పుల మల్లికార్జున్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం అశ్వాపురం లో జరిగిన అంగన్వాడీ టీచర్ ల మీటింగ్ లో అయన ప్రసంగిస్తు గత 8నెలలు గా బూర్గంపహాడ్ ప్రాజెక్ట్ లో పెండింగ్ లో ఉన్న ఆరోగ్యలక్ష్మి గ్యాస్ ఈవెంట్ ఇంటి అద్దెల బిల్లులు చెల్లించాలని అయన కోరారు. మాత శిశు సంరక్షణ లో ప్రధానమైన పౌష్టిక ఆహారం పంపిణి లో కోడిగుడ్డు పంపిణి లో నిర్లక్ష్యం వహిస్తూ లబ్ధిదారులు టీచర్ లు ఆయాలను ఇబ్బందులకు గురి చేస్తున్న గుత్తేదరు పై చర్యలు తీసుకోని కోడిగుడ్డు లను సక్రమంగా పంపిణి చేసే విదంగా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ సమావేశంలో యూనియన్ నాయకులు భారతి, అరుణ రమాదేవి ,విజయలక్ష్మి, కమలా విజయవిలాసం తదితరులు పాల్గొన్నారు.

### 'పక్షి'కి రెక్కలొచ్చాయ్..

(మొదటి పేజీ తరువాయి)


కాగా, ట్విట్టర్‌ను మస్క్ హస్తగతం చేసుకున్న గంటల వ్యవధిలోనే సంస్థ సీఈవో పరాగ్ అగర్వాల్, చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ నెడ్ సెగల్‌ను తొలగించారు. కాగా, ట్విట్టర్ తన చేతికి వచ్చిన తర్వాత ఉద్యోగులను భారీగా తొలగిస్తారంటూ వస్తున్న వార్తలపై మస్క్ ఇప్పటికే స్పందించారు. 75 శాతం ఉద్యోగులను తాను తొలగించబోనని స్పష్టం చేశారు.అయితే, పరాగ్ అగర్వాల్‌ను సీఈవో పదవి నుంచి తప్పిస్తే.. కంపెనీ భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదిక ప్రకారం.. సీఈఓగా నియమితులైన తర్వాత 12 నెలల్లోపు పరాగ్‌ను పదవి నుంచి తొలగిస్తే.. ఇందుకు 42 మిలియన్ డాలర్లు పరిహారంగా చెల్లించాల్సి ఉంటుంది. అంటే మన కరెన్సీలో సుమారు రూ.321 కోట్లు అన్నమాట. ట్విట్టర్‌కు మస్క్ ప్రకటించిన ఆఫర్ ధర ఒక్కో షేరుకు 54.20 డాలర్లుగా ఉంది. దీనికి తోడు కంపెనీకి సంబంధించిన ప్రాక్సీ స్టేట్‌మెంట్‌లోని నిబంధనలను ఆధారంగా సీఈఓకు చెల్లించే పరిహారం మొత్తం 42 మిలియన్ డాలర్లు ఉండవచ్చని రాయిటర్స్ అంచనా వేసింది.

# కేసిఆర్ అభివృద్ధి చూడలేకే బిజెపి కుట్రలు పన్నుతుంది



చౌటుప్పల్, అక్టోబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి):ఆరేగుడం, కాట్రేవు, రెడ్డిబావి గ్రామాల్లో రోడ్డు షో ద్వారా ప్రచార నిర్వహించిన మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్,అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూఅరెగుడం గ్రామాన్ని నేను దత్తత తీసుకున్నాను,ఇక్కడ పొల్యూషన్ ఉంది దగ్గర్లో ఉండే దివిస్ కంపెనీని అడిగాం ఈ గ్రామాన్ని అన్ని అభివృద్ధి చేయాలని ఈ ఊరుకి ఇచ్చిన హామీలు అని తీరుస్తాను చెప్పారు రాజగోపాల్ గురించి ఆలోచించడం దండగ, కారు గుర్తుకు ఓటు వేయండి అన్నారు, అనంతరం మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఓటు వేసే ముందు ఆలోచించండి,అభివృద్ధి కోసం అలోచించి ఓటు వేయాలి,ఒకసారి ఓటు వేసి రాజగోపాల్ ని గెలిపించారు మూడున్నర సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉండి ఏమి చేయలేదు. ముగ్గురు ఎమ్మెల్యే లు వున్నా పార్టీ లోకి పోయే ఏమి అభివృద్ధి చేస్తాడు టీఆరెఎస్ పార్టీ పథకాలు దేశములో అమలు అవుతే దేశం అభివృద్ధి చెడుతుంది... బిజెపి నాయకులు దుబ్బాక,హుజురాబాద్ లో వేల కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు అభివృద్ధి చేయలేదు మునుగోడు అంటే గతంలో ఫ్లోరైడ్ సమస్యలు ఉండేవి ఇప్పుడు అభివృద్ధితో ముందు పోతుంది కేసీఆర్ పంపిన వ్యక్తి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తు మీద ఓటు వేసి గెలిపిచండి అన్నారు, అనంతరం మునుగోడు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలంగాణ తెచ్చుకున్న తర్వాత 2014లో టిఆర్ఎస్ అభ్యర్థిగా నాకు అవకాశం ఇచ్చారుమీరందరూ ఆశీర్వదించి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారు ఈ ప్రాంత వ్యక్తిగా ఈ సమస్యలు తెలిసిన వ్యక్తిగా అన్ని ప్రాంతాలు తిరిగి సమస్యలు తీసుకొని కేసీఆర్ దగ్గరికి వెళ్లి సమస్యలు వివరించి సమస్యలు పరిష్కరించాను అరేగూడెం గ్రామంలో ప్రతి ఇంటికి నీళ్లు ఇచ్చాము ఆడబిడ్డల రుణం తీర్చుకున్నాను 2009లో నుండి ఎంపీగా ఉండే,2018లో ఎమ్మెల్యేగా గెలిచిన రాజగోపాల్ రెడ్డి ఈ ప్రాంతంలో కనీసం ఒక శిలా బతకవేయలేదు,ఒక అభివృద్ధి పని చేయలేదు వాళ్ళ అన్న వెంకటరెడ్డి మంత్రి పదవిలో ఉండే ఏమి అభివృద్ధి చేయలేదు రాజగోపాల్ రెడ్డి గెలిచిన తర్వాత ఒక కొబ్బరికాయ కొడితే 100 పనులు అని చెప్పాడు ఇంతవరకు ఒక్క పని చేయలేదు అభివృద్ధి కోసం రాజీనామా చేసాను అంటున్నావు నీవు రాజీనామా ఎందుకు చేసావో ప్రజలందరికి తెలుసు ఎమ్మెల్యే పదవిని అమ్మకనికి పెట్టావు నీ అభివృద్ధి కోసం మాత్రమే రాజీనామా చేశావు ప్రజల కోసం కాదు నువ్వు అభివృద్ధి కోసం రాజీనామా చేస్తే టిఆర్ఎస్ పార్టీలో చేరితే నిజంగానే అభివృద్ధి కోసం అని అనుకునేవారు ప్రజలు బిజెపి పార్టీ ప్రతిపక్షమే కదా ఇప్పుడు బిజెపి పార్టీలో చేరితే నీకు నిధులు ఎలా వస్తాయి ఎలా అభివృద్ధి చేస్తావు అన్నారు నేను ఓడిన కానీ మీ మధ్యనే ఉన్నాను మీకు సేవ చేశాను మీ కుటుంబ సభ్యుడిగా ఉన్నాను సంక్షేమ పథకాలు అందరికి అందజేసి మీ రుణం తీర్చుకున్నాను దళితులకు గిరిజనులకు మైనార్టీలకు వ్యతిరేకమైన పార్టీ బిజెపి పార్టీ తన ఓటు తను వేసుకునివాడు మిమ్మల్ని ఓటు అడుగుతున్నాడు ఈ ప్రాంతం వాడు కాదు ఈ ప్రాంత వాడైతే అభివృద్ధి చేసేవాడు ఈ ప్రాంత వాసిగా మీ అన్నగా, మీ తమ్ముడిగా ఈ గడ్డమీద వుట్టిన బిడ్డగా మరొక్కసారి వేడుకుంటున్నాను,ఒక్కసారి దీవించండి ఇక్కడ అభివృద్ధి పనులను చేస్తానని మీకు మాటిస్తున్నాను. అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు సర్పంచులు వార్డ్ నెంబర్లు కార్యకర్తలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.,

## నవంబర్ 12న జాతీయ లోక్ అదాలత్



వికారాబాద్ బ్యూరో 28 అక్టోబర్ ప్రజా పాలన : వికారాబాద్ జిల్లా కోర్ట్ న్యాయ సేవాసంస్థ ఆద్వర్యంలో నవంబర్ 12 వ తేదీన శనివారము జాతీయ లోకాదలత్ నిర్వహిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె సుదర్శన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయ సేవాసంస్థ అద్వర్యంలో లోకదాలత్ నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. దీర్ఘకాలిక అపరిష్కృత కేసులు ఏమైనా ఉంటే ఇరువర్గాలను రాజీ కుదుర్చుకునే అవకాశం కల్పించాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెల్లడించారు. రాజీ మార్గమే రాజమార్గమని హితవు పలికారు. రాజీపడడము వలన ఇద్దరు గెలిచినట్లేనని తెలిపారు. పంతాలకు పోయి చిన్న చిన్న తగాదాలతో పోలీసు స్టేషన్ లు కోర్టుల చుట్టూ తిరుగుతూ మీ సమయాన్ని, డబ్బును అనవసరంగా వృధా చేసుకోరాదని స్పష్టం చేశారు. తొందర పాటున పెట్టిన కేసులలో తమ తప్పును తెలుసుకుని రాజీపడి కలిసిమెలిషి ఉండేవిధంగా రెండునెలలకు ఒకసారి జాతీయ లోకదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారులు, వికారాబాద్ అడ్వకేట్ బార్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాలుగొని జాతీయ లోకదాలత్ లో ఎక్కువ కేసులు రాజీపడే విధంగా చూడాలని ప్రధాన న్యాయమూర్తి కోరారు.

## సాదాసీదాగా ముగిసిన బషీరాబాద్ మండల సర్వ సమావేశం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి బషీరాబాద్ మండల సర్వ సమావేశం సాదాసీదాగా ప్రశాంతంగా ముగిసింది .అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించుటకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని బషీరాబాద్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలను క కరుణ ఆ జయప్రసాద్ అన్నారు. బషీరాబాద్ మండలంలో అధికారులు సెలవు పెట్టి వెళ్లడం బాధాకరమని ప్రజాప్రతినిధులు వారిని గౌరవించి రాజ్యాంగాన్ని గౌరవించి వారితో పనులను తీసుకోవాల్సిన అవసరం ఉందని ఇబ్బందులను గౌరవంగాపనులు చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండా వని బషీరాబాద్ మండల అధ్యక్షురాలు అన్నారు. బషీరాబాద్ గ్రామంలో సెక్రటరీ లీవ్ పై వెళ్లడం వెనుక ప్రజాప్రతినిధులు ప్రజలు చట్టవిరుదంగా రూల్స్ వ్యతిరేకంగా విధులు నిర్వహించమని డిమాండ్ చేస్తున్న ఉన్నందున సేలువుపై వెళ్తున్నారని ఆయన ఆవేదనం చేశారు .వారు నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే వారు ఉద్యోగాలు ఊడుతాయని వెళ్తున్నారని అన్నారు. బషీరాబాద్ గ్రామంలో రూల్స్ ను పాటించడం లేదని రుసును గౌరవించడం లేదని అనేక అక్రమాలు అవినీతి జరిగిందని ఉద్దేశంతో ఆయన మాట్లాడారు బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కే రాజరత్నం మాట్లాడుతూ బషీరాబాద్ లో విద్యార్థుల కోసం బస్సును నడపాలని గ్రామం చుట్టూ బస్సు నడపాలని ఆయన ఆర్టీసీ అధికారిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వంశీకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధి పనులు చురుకుగా జరుగుతున్నాయని అజెండా చదివి వినిపించారు. శిశు సంక్షేమం ఉపాధి హామీ చంద్ర క్రాంతి డి ఆర్ డి ఏ అధికారులు అంగన్వాడి అధికారులు అజెండాలో ఉన్న వివరణ చదివి సభకు వినిపించారు.

## గోపిశెట్టి ఆధ్వర్యంలో శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు..



తల్లాడ, అక్టోబర్ 28 (ప్రజా పాలన న్యూస్):తెలుగు రెండు రాష్ట్రాల ప్రజలకు పొంగులేటి అంటే తెలియని వారు ఉండరని, ఏ పదవి లేకపోయినా ఆయనకు ప్రజలే పదవని టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయబాబు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా తల్లాడలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులు తెలుసుకుంటున్న జనహృదయ నేత శ్రీనివాస రెడ్డి అన్నారు.

అన్నదానం, బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ..

పొంగులేటి జన్మదిన వేడుకల్లో భాగంగా కార్యక్రమానికి హాజరైన నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 1000 మందికిపైగా బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. లిఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి, తల్లాడ సర్పంచ్ పోట్టేటి సంధ్యారాణి, టిఆర్ఎస్ నాయకులు యరమల వెంకటేశ్వరరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, జవ్వాజి సుబ్బారావు, బాజోజు శేషభూషణం, ధారా శ్రీనివాసరావు, అనుమోలు సర్వేశ్వరరావు, దుండేటి కేశవరెడ్డి, తూము వెంకటనారాయణ, గణేశుల రవి, సిరిపురపు శ్రీనివాసరావు, వేమిశెట్టి నాగన్న, సర్పంచులు ఆదూరి దాసురావు, బండారు ఏడుకొండలు, గౌడుగునూరి లక్ష్మారెడ్డి, కేతేపల్లి భాస్కర్ రావు, దగ్గులా భద్రారెడ్డి, నరాల గోపాల రెడ్డి, సరికొండ హరీష్ రాజు, దగ్గుల కాంతారెడ్డి, బానోతు నరసింహారావు, పొట్టెటి బ్రహ్మారెడ్డి, సరికొండ అప్పలరాజు, పొన్నం కృష్ణయ్య, గోపాలరావు, రామకృష్ణ, శీలం రాఘవ రెడ్డి, శీనన్న అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం



శంకరపట్నం అక్టోబర్ 28 ప్రజాపాలన:టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేస్తుందని డ్రామాలు చేస్తూ బిజెపి నాయకులపై అసత్యపు ఆరోపణలు చేస్తున్న టిఆర్ఎస్ నాయకుల వైఖరిని ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ శంకరపట్నం మండలాధ్యక్షులు చల్లా ఐలయ్య మానకొండూర్ నియోజకవర్గం బీజేపీ నాయకులు వోరెం జయచందర్ అధ్వర్యంలో ఈ రోజు శంకరపట్నం మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేసి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువ మోర్చా కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు, కేశవపట్నం ఎంపీటీసీ2 ఏనుగుల అనిల్,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్,మండల శాఖ ఉపాధ్యక్షులు కాంతాల రాజిరెడ్డి,పెసరి అర్జున్,మంద శ్రీనివాస్ రెడ్డి,సుదగోని శ్రీనివాస్,మహిళా మోర్చా మండలాధ్యక్షురాలు వెంకటలక్ష్మి గారు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మందాడి జగ్గారెడ్డి,ఉపాధ్యక్షులు రెడ్డి రమణారెడ్డి,దళిత మోర్చా మండలాధ్యక్షులు కనకం సాగర్,%దీజేవీ% మండల అధ్యక్షులు బొడిగె నరేష్,ఉపాధ్యక్షులు బొజ్జ సాయి,%హదీజ% మోర్చా మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,బూత్ అధ్యక్షులు చింతిరెడ్డి రాజిరెడ్డి,కరణం సమ్మిరెడ్డి,కేశవేణి అశోక్,నాయకులు పల్లె శివారెడ్డి,సాయి తదితరులు పాల్గొన్నారు.

## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయం: చిరగోని లింగస్వామి



చౌటుప్పల్, అక్టోబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి):చౌటుప్పల్ మండలంలోని చింతలగూడెం గ్రామంలో చిరగొని లింగస్వామి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కొరకు ప్రచారం నిర్వహించారు ప్రచార భాగంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ కెసిఆర్ చేసిన పనులను ప్రవేశపెట్టిన సంస్థల పథకాలను ప్రజలకు తెలియజేశారు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు అనంతరం టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి కేవలం టిఆర్ఎస్ పార్టీతోనే అవుతుందని అన్నారు తాను ఎమ్మెల్యే ఉన్నప్పుడు చేసిన పనులు ప్రజలకు వివరించారు రాజగోపాల్ రెడ్డి గత మూడు సంవత్సరాలుగా చేసింది ఏమీ లేదని అని అన్నారు కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చిరగోని లింగస్వామి, ఉపసర్పంచ్ అంజిరెడ్డి, జూబ్లీ శివకుమార్, కురుమిద్ద నవ్య, సురుకంటి వెంకటరెడ్డి, సురుకంటి ఓంకార్ రెడ్డి, బొమ్మ కంటి రాజు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో జననేతకు ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



మధిర రూరల్ అక్టోబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) నియోజవర్గ పరిధిలో జననేత ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు నిర్వహించిన టిఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ మరియు పొంగులేటి అభిమానులు ఆధ్వర్యంలో మధిర పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ సెంటర్లో జన్మదిన వేడుకలు కేకును కట్ చేశారు అనంతరం అక్కడనుండి పొంగులేటి అభిమానులు టిఆర్ఎస్ నాయకులు మోటార్ మోటార్ సైకిళ్ళ పై ర్యాలీగా బయలుదేరి మెయిన్ రోడ్డు నుండి ఆర్వోబి మీదగా రెడ్డి కళ్యాణ మండపం వరకు చేరుకున్నారు అక్కడ ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని టిఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. అనంతరం అక్కడ కేక్ కట్ చేసి హాజరైన వారందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు అనంతరం ఆర్కె వృద్ధుల ఆశ్రమంలో, డాక్టర్ వసంతమ్మ మానసిక వికలాంగుల వసతి గృహంలో అన్నదానాలు ఏర్పాటు చేశారు అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు యన్నం కోటేశ్వరరావు రజిని దంపతులు దేవిశెట్టి రంగారావు సిద్ధినేనిగూడెం సహకార సంఘం అధ్యక్షులు కటికల సీతారామరెడ్డి నాగవరపాడు మాజీ సర్పంచ్ చావలి రామరాజు ఇల్లూరు సర్పంచ్ కోటా రామారావు నిదానపురం సర్పంచ్ బాధా కృష్ణారెడ్డి ఎర్రుపాలెం జడ్పిటిసి శీలం కవిత పోలీస్ గృహ నిర్మాణ శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, ఎర్రగుంట రమేష్, చెరుకూరి నాగార్జున, మొండితోక సుధాకర్ అక్కినపల్లి నాగేశ్వరరావు సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు


ప్రజాపాలన


జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీంపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |
| ఎల్.వెంకట్ | - | మందమర్రి | - | 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | - | కేతనపల్లి | - | 9701844456 |
| సాయిబాబు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9603149645 |
| ఎన్.బండయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| ఊదిరి మహేష్ | - | చౌటుప్పల్ | - | 9550941419 |

# నియోజవర్గంలో పొంగులేటికి తరగని ప్రజాదరణ

## పొంగులేటి కి జన్మదినం సందర్భంగా ప్రజలు బ్రహ్మరథం



మధిర అక్టోబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో నియోజవర్గ ప్రజలు పొంగులేటికి తరగని ప్రజా పొంగులేటి కి జన్మదిన వేడుక సందర్భంగా ప్రజల నుండి బ్రహ్మరథం పట్టారు అనంతరం ఘనంగా నిర్వహించిన పొంగులేటి జన్మదిన వేడుకలుమధిరలో పొంగులేటికి తరగని ప్రజాదరణజన్మదిన వేడుకల్లో భారీ బైక్ ర్యాలీతో పాల్గొన్న అభిమానులు మధిర నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకల్లో మరోసారి పొంగులేటి పట్ల ప్రజల్లో చెక్కు చెదరని అభిమానం స్పష్టంగా కనిపించింది. ఈ వేడుకలను చూసి ఆయనను ప్రజల మనిషిగా చెప్పుకుంటూ టిఆర్ఎస్ క్యాడర్ సంతోషం వ్యక్తం చేస్తుంది. ఆంధ్ర సరిహద్దులో ఉన్న మధిర నియోజకవర్గంలో గులాబీ పార్టీని బలోపేతం చేయడంలో పొంగులేటి పాత్ర మరువలేనిది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఖమ్మం పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై టిఆర్ఎస్ పార్టీలో చేరి ఆపార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పని చేశారు. పొంగులేటి నిత్యం జిల్లాలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శుభకార్యాల్లో, ప్రమాదాల్లో గాయపడినవారిని, ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను, పరామర్శిస్తూ బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తుండేవారు. ఆపదలో ఉన్నవారు ఇబ్బందుల్లో ఉన్న వారు సాయం అడిగితే లేదు, కాదు, అని చెప్పడం ఆయన డిక్షనరీలో లేదు. పొంగులేటి పదవిలో ఉన్నా, లేకపోయినా, ఆయన ప్రజల మధ్య తిరుగుతూ ప్రజల మనిషిగా చెప్పుకుంటూ ఆయన అభిమానులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం విశేషం. జిల్లాలో మారిన ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఎటువంటి రాజకీయ బాధ్యతలు లేనప్పటికీ పొంగులేటిపై మధిర ప్రాంత ప్రజల్లో కులమతాలకతీతంగా టిఆర్ఎస్ పార్టీ కేడర్లో ఉన్న ప్రజాదరణ పొంగులేటి జన్మదిన వేడుకల్లో ప్రస్ఫుటంగా వ్యక్తమైంది. ప్రజా ప్రతినిధిగా రాజకీయ నాయకుడిగా ఈ ప్రాంత ప్రజానీకంతో పొంగులేటి ఏర్పరుచుకున్న రాజకీయ, వ్యక్తిగత సంబంధాలు, ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి పనులు వ్యక్తిగత సహాయాలు పొంగులేటిని జననేతగా, అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా విలక్షణ రాజకీయ నేతగా నిలబెట్టాయి. పార్టీలో ఎవరికీ ఏ కష్టం వచ్చినా నేనున్నా అనే భరోసాని కల్పించడంలో ఆయన ముందుండేవారు. మధిర నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మధిర పట్టణంలో భారీ ఫ్లెక్సీలు బ్యానర్లు కట్టి తమ అభిమాన నాయకుడి పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. పుట్టినరోజు సంబరాలు ఒక పండుగ మాదిరిగా జరుపుకోవడం విశేషం. ఎప్పటికైనా తాను నమ్ముకున్న పార్టీ తనకు అన్యాయం చేయదని ఉద్దేశంతో పార్టీ ఏది చెబితే ఆ పనిని సమర్ధవంతంగా నిర్వహిస్తూ పార్టీ అధిష్టానం దృష్టిలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారు. అయితే రాజకీయ సామాజిక కారణాల నేపథ్యంలో ఆయనకు తాత్కాలికంగా ఏ పదవి దక్కలేదు. భవిష్యత్తులో ఆయనకు మంచి పదవి బాధ్యతలు అప్పగించి సముచిత స్థానం కల్పించి ఆయన సేవలను టిఆర్ఎస్ పార్టీ తప్పనిసరిగా వినియోగించుకుంటున్నారని ఆ పార్టీలో చర్చలు జోరుగా నడుస్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ పురపాలక శాఖ మంత్రి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రతి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపు కోసం పొంగులేటి కృషి చేశారు. ఏపదవి లేకపోయినా పని చేస్తూ అటు పార్టీ కేడర్లో పొంగులేటి అభిమానుల్లో ఆయన ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నారు.

## మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో ఎన్సిడి కిట్స్ పంపిణీ



జన్నారం, అక్టోబర్ 28, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల గ్రామపంచాయతీ పరిధిలో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఎన్సిడి కిడ్స్ పంపిణీ చేయడం జరిగిందని శుక్రవారం స్థానిక సర్పంచ్ భూషనావేణి గంగాధర్ గౌడ్, ఎంపీటీసీ ఎండి రియాజుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీపీ షుగర్ దయాబెటిక్ రోగులకు పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది, శుభక్త హెచ్ ఏ, కల్పన హెచ్ ఎ, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నక్కల గరుబు బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో సి సి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన



మధిర రూరల్ అక్టోబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో శుక్రవారం నాడు నక్కలగరుబు బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో శ్రీకాకుళ కృష్ణమాచారి ఇంటి దగ్గర నుండి ఏరదేశి తిరుపతయ్య ఇంటి వరకు 5 లక్షల రూపాయలతో నిర్మించే సిమెంట్ రోడ్డుకు సర్పంచ్ మునగా వెంకట్రావమ్మ శంకుస్థాపన చేశారు మీ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో కేసీఆర్ ప్రభుత్వం గ్రామాభివృద్ధిలో అనేక సంక్షేమాలు తీసుకొచ్చి గ్రామంలో ఉన్నన పచ్చదనాన్ని పరిశుభ్రతను గ్రామానికి ప్రజా ప్రతినిధుల్ను నాయకులు అభిమానంతో అభివృద్ధి జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ శీలం హేమలత, వార్డ్ మెంబర్లు, టిఆర్ఎస్ నాయకులు దేవిశెట్టి రంగయ్య, మునగ వీరబాబు, శీలం లక్ష్మయ్య, ఏరదేశి భద్రయ్య, జోనిబోయిన నాగేశ్వరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కల్హేర్ మండలంలో ఆరోగ్య కిట్ల పంపిణీ



హైదరాబాద్ అక్టోబర్ 28 ప్రజాపాలన: ఆరోగ్య కిట్లను పంపిణీ చేసిన కల్హేర్ మండల సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ నియోజకవర్గ పరిధిలోని కల్హేర్ మండల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కిట్లను పలువురు ప్రజాప్రతినిధుల ఆద్వర్యంలో రోగులకు పంపిణీ చేయడం జరిగిందని సంబంధిత డాక్టర్ జాదవ్ తెలియజేశారు. ప్రభుత్వం రోగులకు ఉచితంగా అందజేస్తున్న ఆరోగ్య కిట్లను తీసుకుని పలువురు అభినందించారు.

## హామీలు నెరవేర్చని టిఆర్ఎస్ పార్టీని మునుగోడులో ఓడించాలి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 28ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అమిలు అమలు చేయటంలో పూర్తిగా విఫలం అయ్యింది అన్నారు ముఖ్యంగా రైతులకు లక్ష రూపాయల లోపు రుణాలు మాపి చేస్తాను అని మాపి చేయలేదు నిరుపేద కుటుంబాలకు డబల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేయలేదు భూమి లేని దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయలేదు రైతుల భూములు సక్రమంగా సారి చేయటానికి పూర్తి స్థాయిలో ధరణి పోర్టల్ అమలు చేయలేదు మునుగోడు నియోజకవర్గం.సంస్థాన్ నారాయణ పురం మండలం రాచకొండ ప్రాంతంలో ప్రభుత్వం పంపిణీ చేసిన భూముల్లో తార తరాల నుండి సాగు చేసుకొని జీవనం సాగిస్తున్న గిరిజన రైతులకు గత ప్రభుత్వాలు పాస్ బుక్ లు పంపిణీ చేసారు రైతులకు అన్ని విధాలుగా హక్కులు కల్పించారు కాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాచకొండ రైతుల భూమి రికార్డు వివరాలు మొత్తం ఆన్ లైన్ నుండి తొలగించి రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీరా అన్యాయం చేసింది రాచకొండ భూముల కోసం రైతులు ఇప్పట్టికి పోరాటం చేస్తున్న వారికి న్యాయం జరగలేదు అన్నారు అలాగే మార్రిగూడా మండలం చర్లగూడెం ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోయిన రైతులకు గ్రామాల్లో ఇండ్లు కోల్పోతున్న ప్రజలకు ఇప్పట్టి వరకు పూర్తి స్థాయిలో పరిహారం చెలించటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది అన్నారు అందుకే ప్రజలకు ఇచ్చిన మాట తప్పిన ప్రభుత్వనికి మునుగోడు నియోజకవర్గం ప్రజలు ఉప ఎన్నికల్లో ఓడించి ముఖ్యమంత్రి కేసీఆర్ కు తగిన గుణపాఠం చెప్పాలి అన్నారు.

## హేలీ నిస్సీ పాస్టర్ ఫెలోషిప్ మండల నూతన కమిటీ ఎన్నిక



జన్నారం, అక్టోబర్ 28, ప్రజాపాలన: హెలీ నిస్సీ పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీని శుక్రవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ జన్నారం మండల నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడు పాస్టర్ ప్రేమానందం, అధ్యక్షుడు పాస్టర్ ఎం పురుషోత్తం, ఉపాధ్యక్షుడు పాస్టర్ ఆర్ ప్రకాష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ కె షాలేమా రాజు, ఉప కార్యదర్శి పాస్టర్ నతనియేలు, కోశాధికారి పాస్టర్ కె ఎజ్ర, సలహాదారులు పాస్టర్ ప్రభుదాస్, ఇశ్రాయేలు, ఏసురత్నం, ఎన్నుకోబడినారు. ఈ నూతన కమిటీకి ఎన్నికకు ముఖ్య అతిథులుగా జన్నారం సర్పంచ్ భూషనావేని గంగాధర్ గౌడ్, జన్నారం ఎంపీటీసీ ఎండీ రియాజుద్దీన్, పాస్టర్ కమలాకర్ ఎండియుపిఎఫ్ మంచిర్యాల, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నూతన కోరుట్ల పట్టణ కార్యదర్శిగా మాడవేణి సునీల్




కోరుట్ల, అక్టోబర్ 28 ( ప్రజాపాలన ప్రతినిధి ):కోరుట్ల పట్టణాల్లో అఖిల భారతీయ విద్యార్థి కోరుట్ల నగర కమిటీ శుక్రవారం రోజున ఎన్నుకున్నారు .ముఖ్య అతిథిగా విభాగ్ సంఘటన మంత్రి రాజు సాగర్ పాల్గొన్నారు. ఈ రాజు సాగర్ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి పరిషత్ 1949 స్థాపించిన నుండి అనేక విద్యారంగ సమస్యల పైన ఉద్యమాలు చేసిందని విద్యార్థి పరిషత్ విద్యారంగ సమస్యలు కాకుండా సామాజిక సమస్యల పైన ఉద్యమాలు చేస్తుందని జ్ఞానం శీలం ఏకత తో విద్యార్తిలందరిని జాతీయత భావం దేశభక్తి వైపు నడిపిస్తున్న ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ తెలియజేశారు. నూతన కార్యవర్గం నగర కార్యదర్శి మాడవేణి సునీల్ , నగర ఉపాధ్యక్షులుగా ప్రణయ్, ఆదిత్య, శివకుమార్,నగర సంయుక్త కార్యదర్శులుగా సాయి చందు, శ్రవణ్, మానస, గర్ల్స్ కన్వీనర్ భావన,కో కన్వినర్ రుచిష్య,స్టూడెంట్ ఫర్ దేవోలెప్మెంర్ కన్వీనర్:- మహాదేవ్ ,స్టూడెంట్ ఫర్ సేవ ఇంచార్జి సంజీవ్,స్పోర్ట్స్ ఇంచార్జి అజయ్,సభ్యులుగా అజయ్, భారత్, మణిదీప్, సౌమిత్, నిఖిల్, మహేందర్, అక్షయ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు



మధిర అక్టోబర్ 28 (ప్రజా పాలన ప్రతినిధి):మధిర పట్టణంలోని లడక్ బజార్ అయ్యప్ప నగర్లో వేంచేసియున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీకమాసంలోశుక్రవారం నాడు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఈరోజు అన్నదానం కార్యక్రమాన్ని ఖరీదు శ్రీనివాస్ వితరణ చేశారు ప్రతి సంవత్సరం కార్తీకమాసం ప్రారంభం నుండి మండల పూజలు పూర్తయ్యేంతవరకు మధిర పరిసర ప్రాంత అయ్యప్ప మాలదారులకు అయ్యప్ప స్వామి ఆలయంలో దాతల సహకారంతో ప్రతిరోజు ఉచితంగా అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. అనేక సంవత్సరాలుగా అయ్యప్ప స్వామి ఆలయంలో మాలదారులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో నిర్వహిస్తున్నారు. 63 రోజులపాటు జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి సరిపడే బియ్యాన్ని పసుర గ్రూప్ ఆఫ్ చైర్మన్ పబ్బతి వెంకట రవి వారి సోదరులు వితరణగా అందజేశారు. తొలి రోజు మాలదారులకు అన్నదానాన్ని ప్రముఖ వైద్యులు సనుగుళ్ళ విజయ శ్రీనివాస్ దంపతులు ఏర్పాటు చేశారు. నవంబర్ 17 నుండి డిసెంబర్ 27 వరకు స్వామివారి ఆలయంలో మండల పూజలు నిర్వహించనున్నారు. అదేవిధంగా నవంబర్ 30 నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు స్వామివారి ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో , ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు చలువాది ధర్మారావు, చలువది శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, గురుస్వాములు వంకాయలపాటి నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, చెరుపల్లి శ్రీధర్,మైనేడి జగన్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు

## మునుగోడు ఎన్నికల ప్రచారంలో మలుపు వేణుగోపాలరావు, చిలుకల బుగ్గ రాములు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 28 ప్రజాపాలన ప్రతినిధి. మునుగోడు ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు నెడు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రదాన కార్యదర్శి మడుపు వెణుగొపాల్ రావ్ మండల అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు అధ్వర్యంలో అజిలపుర్ గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ప్రజలలొ కెసిఅర్ పట్ల టిఆర్ఎస్ పట్ల ప్రజలు విశెషమైన అబిమానని చూపించారు వృదులకు అందచెస్తున్న పించన్ వల్ల వారిలొ ఆత్మగౌరవం పెరిగింది,రైతు బందు 24 గంటల కరెంట్ తొ రైతుల లొ అత్మ విశ్వాసం పెరిగింది..అంతె కాకుండా ఓంటరి మహిళల పించన్లు అనెక ఇతర సంక్షేమ పథకాల ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతం రాజేందర్, కొండు రవి, బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఏరుకొండ శంకర్, సీనియర్ నాయకులు ఎండి హాజి మస్తాన్, దండు మైలారం బీసీ సెల్ అధ్యక్షుడు పొన్నాల కృష్ణ, అధ్యక్షులు మంగ ఐలేష్, అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన సర్పంచ్ మారెళ్ళ మమత..




తల్లాడ, అక్టోబర్ 28(ప్రజాపాలన న్యూస్): లిఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత శుక్రవారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన పొంగులేటి వీరాభిమానులు షేక్. యాకూబ్ పాషా, రాగం నాగరాజు దాతల సహకారంతో కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పొంగులేటి రెండు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితులని, ఆయన జన్మదిన వేడుకలు వాడవాడల జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, మాజీ ఎంపీటీసీలు తుమ్మలపల్లి సత్యవతి, తాళ్ల జోసెఫ్, టిఆర్ఎస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య, లక్ష్మారెడ్డి, కేశవరెడ్డి, మారెళ్ళ మల్లికార్జునరావు, గోవిందు నరసింహారావు, పులి వెంకట నరసయ్య, షేక్ యాకుబ్ పాషా, యం డి బాబు, షేక్. మైమూద్ పాషా, చింతల నరేష్ పాల్గొన్నారు.

## పులుమద్దిలో పోడు భూముల సమస్యల గురించి పరిష్కారం: మండల రెవెన్యూ అధికారిణి షర్మిల



వికారాబాద్ బ్యూరో 28 అక్టోబర్ ప్రజా పాలన : పోడు భూముల దీర్ఘకాలిక అపరిస్కృత సమస్యల గురించి గ్రామ సభలో రైతులకు అవగాహన కల్పించామని వికారాబాద్ మండల రెవెన్యూ అధికారిణి షర్మిల అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలోని పులుమద్ది గ్రామంలో గ్రామ సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి పంచాయతీ కార్యదర్శి షాహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోడు భూముల సమస్యల పరిష్కారం గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారిణి షర్మిల మాట్లాడుతూ గ్రామంలోని రైతులు 161 మంది పోడు భూముల సమస్య గురించి దరఖాస్తు చేసుకున్నారని స్పష్టం చేశారు. 358 ఎకరాలకు సంబంధించిన భూ వివరాలను సక్రమంగా ఎవరికి ఎంత భూమి ఉన్నదో రికార్డ్ చేస్తామని వివరించారు. వచ్చిన దరఖాస్తులలో 30 వరకు టేబుల్ వర్క్ పూర్తి చేశామని తెలిపారు. అన్ని ఫిర్యాదుల టేబుల్ వర్క్ పూర్తయిన వెంటనే క్షేత్ర పరిశీలనలో సర్వేయర్ మహేందర్ తో సర్వే చేయిస్తామని చెప్పారు. పులుమద్ది గ్రామ సర్పంచ్ తిమ్మాపురం మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో చాలామంది రైతులు భూ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల రెవెన్యూ రెవెన్యూ అధికారిణి షర్మిల మన గ్రామంలోని భూ సమస్యల పరిష్కారం గురించి సానుకూల దృక్పథంతో పరిశీలించి న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ఏ రైతుకు ఎంత భూమిలో సాగు చేసుకుంటున్నాడు పక్కాగా సమాచారాన్ని సేకరించి రికార్డు చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమృతమ్మ ఎంపీటీసీ అనుసూజ ప్రభాకర్ రెడ్డి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బి కార్తీక్ రెడ్డి వీఆర్ఏ కే వెంకటయ్య గ్రామ వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వంశీ పైడిపల్లిపై దిల్ రాజు గరంగరం!?



మహేష్ బాబుతో మహర్షి సినిమా తీసిన వంశీ పైడిపల్లి కమర్షియల్ దర్శకుడిగా మంచి మార్కులు కొట్టేశాడు కానీ ఫ్యాన్స్ ను అయితే ఆ సినిమా పూర్తి స్థాయిలో ఆకట్టుకోలేదు. ఇక ఆ సినిమాకు నేషనల్ అవార్డు రావడం కూడా ఆశ్చర్యం అనేవాళ్ళు కూడా ఉన్నారు. ఇక వంశీ కెరీర్ లో పెద్దగా ప్రయోగాలు చేసింది ఏమి లేదు. ఎంత డిఫరెంట్ కథ తీసుకున్నా కూడా అదే పాత మసాలా కలిపేస్తుంటాడు అనే విమర్శ ఉంది. ఇక అతని ట్రాక్ రికార్డును పక్కన పెడుతే ఇప్పుడు విజయ్ తో వారసుడు సినిమా చేస్తుండడం అతనికి జాక్ పాట్ అని చెప్పవచ్చు. ఇక ఆ సినిమా ఎలాంటి రిజల్ట్ అందుకుంటుందో కానీ ఇప్పుడు మాత్రం ట్రోలర్స్ కు ఫుల్ మీల్స్ ఇస్తోంది. దాదాపు మహర్షి ఫార్మాట్ లోనే సినిమా ఉంటుందని కామెంట్స్ వస్తున్నాయి. అదాలా ఉంచితే.. వంశీ పైడిపల్లి ఇటీవల మాట్లాడిన తీరు నిర్మాత దిల్ రాజుకు కోపం తెప్పించినట్లు తెలుస్తోంది. ఒక తమిళ మీడియాలో మాట్లాడిన వంశీ వారసుడు కంప్లీట్ తమిళ్ సినిమా అని బలంగా చెప్పాడు. ఇక తమిళ సినిమా అయినప్పుడు సంక్రాంతి ఫెస్టివల్ లో తెలుగులో అయితే తక్కువ థియేటర్లు వస్తాయని నెటిజన్లు గట్టిగానే వేసుకున్నారు. అసలే విడుదలైన రెండు మూడు షూటింగ్ స్టిల్స్ కు మహర్షి ఫ్లేవర్ గుప్పుమంటోంది. ఈ తరుణంలో వంశీ ఇది పూర్తిగా తమిళ సినిమా అని అనడంతో మహర్షిని రీమేక్ చేసినట్లు ఉన్నారని తెలుగు నెటిజన్లు తమిళం ఆడియెన్స్ కు మండేలా ట్రోల్ మొదలెట్టేశారు. ఇక దిల్ రాజు ఇది కరెక్ట్ కాదని వంశీ పై కాస్త గరమైనట్లు తెలుస్తోంది. వారిద్దరి మధ్య సోదర భావం ఉండడంతో కాస్త గట్టిగా వాదించుకున్న సందర్భాలు ఉన్నాయట. ఇక దిల్ రాజు ఆ చనువుతో గట్టిగానే కౌంటర్ ఇచ్చి ఉండవచ్చనే కామెంట్స్ అయితే వస్తున్నాయి. ఏదేమైనా వారసుడు సినిమాకు తెలుగులో రిలీజైతే గాని కలెక్షన్స్ ఎలా ఉంటాయనేది ఊహించడం కష్టం. ఇక విజయ్ అయితే ఈ సినిమాతో తెలుగు మార్కెట్ పై పట్టు సాధించాలని అనుకుంటున్నాడు. ఇక దిల్ రాజు కూడా అటు తమిళంలో కూడా బిగ్ హిట్ తో బిజినెస్ చేసుకోవాలని కోరుకుంటున్నాడు.

## కార్తీ "సర్దార్" కి రెండో వారం లో పెరిగిన థియేటర్లు!




కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ వరుస సినిమాలతో ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. పొన్నియిన్ సెల్వన్ చిత్రం విజయం తర్వాత ఇప్పుడు సర్దార్ సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్నారు. ఈ చిత్రం పై ప్రేక్షకుల నుండి విమర్శకుల వరకూ సర్వత్రా ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సినిమాకి మంచి మౌత్ టాక్ తో పాటుగా, రివ్యూ లు కూడా బాగున్నాయి. పీఎస్ మిత్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా అన్ని చోట్లా సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. స్పై థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ చిత్రం అందరినీ ఆకట్టుకోవడంతో రెండో వారంలో స్క్రీన్ కౌంట్ 380 నుంచి దాదాపు 500కి పెరిగిందనేది తాజా వార్త. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబడుతోన్న ఈ చిత్రం లో రాశి ఖన్నా, లైలా, రజిషా విజయన్‌లు కీలక పాత్రల్లో నటించారు. ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మించిన ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీత దర్శకుడు. సర్దార్ 2ని ఇటీవలే ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రం కోసం ప్రేక్షకులు, అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

# 9 ఏళ్ల తర్వాత.. బాక్సాఫీస్ దగ్గర స్టార్ వార్..!

సంక్రాంతి వచ్చింది అంటే సినిమాల పండుగ వచ్చినట్టే. ఎప్పటిలానే 2023 సంక్రాంతికి కూడా బాక్సాఫీస్ ని షేక్ చేసేందుకు స్టార్ సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. ఈ క్రమంలో టాలీవుడ్ లో ఇప్పటికే నాలుగైదు సినిమాలు సంక్రాంతికి రిలీజ్ అంటూ ఖర్చీఫ్ వేసుకున్నాయి. మన దగ్గర ఇలా ఉంటే పొరుగు భాష తమిళనాడులో కూడా సంక్రాంతికి మెగా ఫైట్ జరుగనుంది. అక్కడ బాక్సాఫీస్ దగ్గర స్టార్ వార్ షురూ కానుంది. ముఖ్యంగా కోలీవుడ్ స్టార్ హీరోలు అజిత్ వర్సెస్ విజయ్ ఫైట్ రానున్న సంక్రాంతికి జరుగనుంది. విజయ్ ప్రస్తుతం వారిసు సినిమా చేస్తున్నాడు. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమాని వంశీ పైడిపల్లి డైరెక్ట్ చేస్తున్నారు. తెలుగు తమిళ భాషల్లో బైలింగ్వల్ మూవీగా ఈ సినిమా వస్తుంది. ఈ మూవీని 2023 సంక్రాంతి రిలీజ్ ఫిక్స్ చేశారు. ఇక




ఈ సినిమాకు పోటీగా అజిత్ తునివు సినిమా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. హెచ్. వినోద్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ మూవీతో అజిత్ మరోసారి బాక్సాఫీస్ దగ్గర తన సత్తా చాటనున్నారు. ముఖ్యంగా అజిత్ విజయ్ మధ్య పోటీ ఆసక్తికరంగా మారనుంది. కోలీవుడ్ లో ఈ ఇద్దరి స్టార్ ఫ్యాన్స్ మధ్య రెగ్యులర్ గా గొడవలు జరుగుతూ ఉంటాయి. తల ఫ్యాన్స్ వర్సెస్ దళపతి ఫ్యాన్స్ హంగామా ఇదివరకు చాలాసార్లు వార్తల్లో నిలిచారు. ఇక ఇప్పుడు ఇద్దరు హీరోల సినిమాలు పోటీకి దిగితే మాత్రం ఫ్యాన్ వార్ తీవ్ర స్థాయికి చేరే అవకాశం ఉంటుంది. అజిత్ విజయ్ సినిమాలు పోటీ పడటం ఇది మొదటిసారి కాదు. 9 ఏళ్ల క్రితం అజిత్ వీరం.. విజయ్ జిల్లా సినిమాలు కూడా సంక్రాంతికి పోటీ పడ్డాయి. అప్పుడు రెండు సినిమాలు మంచి ఫలితాన్ని అందుకున్నాయి. అజిత్ తునివు సినిమా సంక్రాంతి రిలీజ్ అఫీషియల్ ఎనౌన్స్ మెంట్ రాలేదు. పొంగల్ కి విజయ్ వారసుడు ఒక్కడే అఫీషియల్ కాగా అజిత్ సినిమా కూడా రిలీజ్ చేయాలని చూస్తున్నారు మేకర్స్. అజిత్ తునివులో మళయాళ భామ మంజు వారియర్ హీరోయిన్ గా నటిస్తుంది. ఈమధ్యనే రిలీజైన ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై బజ్ క్రియేట్ చేసింది. విజయ్ వారిసు సినిమాలో కన్నడ భామ రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తుంది. దళపతి విజయ్ వారిసు సినిమా ప్రచార చిత్రాలు కూడా సినిమాపై ఆసక్తి పెంచుతున్నాయి. మరి ఈ సినిమాల మధ్య పోటీ ఉంటుందా లేదా అన్నది త్వరలో తెలుస్తుంది.

# 'ఆదిపురుష్' అంతసేపు కూర్చోబెడతాడా..?

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న మైథలాజికల్ డ్రామా "ఆదిపురుష్". రామాయణం ఇతిహాసం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ దర్శకత్వం వహిస్తుండగా.. టీ-సిరీస్ సంస్థ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. 'ఆది పురుష్' చిత్రాన్ని సంక్రాంతి సందర్భంగా జనవరి 12న పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇటీవల వచ్చిన టీజర్ పై పెద్ద ఎత్తున ట్రోలింగ్ జరిగిన నేపథ్యంలో.. ఇప్పుడు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ మీద ఎక్కువ శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది. అయితే లేటెస్టుగా 'ఆది పురుష్' మూవీ రన్ టైం గురించి సోషల్ మీడియాలో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. ఈ పౌరాణిక గాథ నిడివి దాదాపు 3 గంటల 15 నిమిషాలు వచ్చిందని ప్రచారం జరుగుతుండటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. రామాయణం వంటి మహా కావ్యం ఆధారంగా రూపొందుతున్న సినిమా కావడంతో.. నిడివి ఎక్కువగా వచ్చిందని అంటున్నారు. ఈ నేపథ్యంలో మరీ రన్ టైం అంత అంటే కష్టమేమోననే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కాలంలో ఓటీటీలకు అలవాటు పడిపోయిన జనాలను థియేటర్లలో కూర్చోబెట్టటానికి.. బోర్ కొట్టకుండా సినిమా లెన్త్ క్రిస్పీగా ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. అదే సమయంలో మంచి కంటెంట్ ఉన్న సినిమాలు 3 గంటలు లేదా అంతకంటే ఎక్కువ నిడివితో వచ్చినా ప్రేక్షకులు ఆదరించారు. 2022 లో వచ్చిన 'ది కాశ్మీర్ ఫైల్స్' - కేజీఎఫ్- ఆర్ఆర్ఆర్ - 'విక్రమ్' - 'పొన్నియన్ సెల్వన్' వంటి కొన్ని చిత్రాలు నిడివి అనేది సమస్య కాదని నిరూపించాయి. ప్రభాస్ నటించిన 'బాహుబలి' నిడివి



కూడా ఎక్కువే. మంచి కంటెంట్ ఉంది కాబట్టే ఆ సినిమాలకు లాంగ్ రన్ టైమ్ వర్క్ ఔట్ అయింది. ఇప్పుడు 'ఆది పురుష్' కూడా అదే స్థాయిలో ఉంటే మాత్రం.. 3 గంటలైనా ప్రేక్షకులు థియేటర్ లో కూర్చునే అవకాశం ఉంటుంది. అందులోనూ ఇది మోషన్ క్యాప్చర్ టెక్నాలజీతో 3డీలో తీసిన సినిమా కాబట్టి.. విజువల్స్ - వీఎఫ్ఎక్స్ అద్భుతంగా ఉంటే లెన్త్ గురించి పెద్దగా పట్టించుకోకపోవచ్చు. కాకపోతే అవుట్ పుట్ ఏమాత్రం తేడా కొట్టినా భీభత్సమైన ట్రోలింగ్ ఎదుర్కోవలసి వస్తుంది. అదే మైనస్ గా మారుతుంది. ఇటీవల టీజర్ విషయంలో అదే జరిగింది. కానీ 3డీలో ప్రదర్శించిన టీజర్ కు మాత్రం ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. రేపు థియేటర్లలో ఈ చిత్రానికి ఏవిధమైన స్పందన లభిస్తుందో చూడాలి. కాగా 'ఆది పురుష్' సినిమాలో రాఘవగా ప్రభాస్.. జానకిగా కృతి సనన్ నటిస్తున్నారు.

# 'బింబిసార 2' లేటెస్ట్ అప్డేట్..!


నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన ఫిక్షనల్ సోసియో ఫాంటసీ యాక్షన్ మూవీ "బింబిసార" బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఫస్ట్ వీకెండ్ లోనే బ్రేక్ ఈవెన్ మార్క్ క్రాస్ అందుకొని.. గత కొన్నేళ్లుగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న హీరో కెరీర్ కు జోష్ తీసుకొచ్చింది.. నిజా నికి ఈ సినిమా రిలీజ్ అవ్వక ముందే 'బింబిసార 2' ఉంటుందని దర్శక హీరోలు ప్రకటించారు. మొదటి భాగం అద్భుతమైన విజయం సాధించిన నేపథ్యంలో.. మల్లిడి వశిష్ట ప్రస్తుతం సెకండ్ పార్ట్ స్క్రిప్ట్ పై పని చేస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభమయ్యా



యని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ బాలీవుడ్ మీడియాతో మాట్లాడిన వశిష్ట.. 'బింబిసార 2' సినిమా గురించి పలు విషయాలు పంచుకున్నారు. కళ్యాణ్ రామ్ కమిటైన ఇతర ప్రాజెక్ట్స్ పూర్తవడాన్ని బట్టి జూన్-జూలై నాటికి తమ సినిమా షూటింగ్ ని ప్రారంభించాలని చూస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. ఫస్ట్ పార్ట్ భారీ హిట్ అయినందున తనపై విపరీతమైన ఒత్తిడి ఉందని అన్నారు. ప్రేక్షకులు ఎలాంటి అంచనాలు లేకుండా థియేటర్లకు వెళ్లి ఒక ఫాంటసీ సినిమా చూశారు. అది క్లిక్ అయింది. సినిమా అంతా వారికి ఆశ్చర్యం కలిగించింది. కానీ ఇప్పు డు పార్ట్-2 లో మనం ఏమి ఇస్తున్నామో తెలుసుకోవడానికి వారు ఆసక్తి కనబరుస్తారు. నేను వారికి కొత్తది ఇవ్వాలి కాబట్టి నాపై కూడా మరిన్ని అంచనాలు మరియు మరింత ఒత్తిడి ఉంటుంది. ఇది పార్ట్ వన్ కి ఖచ్చితంగా సంబంధం కలిగి ఉంటుంది అని వశిష్ట పేర్కొన్నారు. ఇకపోతే కళ్యాణ్ రామ్ రాబోయే ప్రాజెక్ట్స్ విషయానికొస్తే.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో నూతన దర్శకుడు రాజేంద్రతో చేస్తున్న సినిమా షూటింగ్ పూర్తయింది. దేనికి 'అమిగోస్' అనే టైటిల్ ను పరిశీలిస్తున్నట్టు సమాచారం. డిసెంబర్ 2న విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుంది.

# ప్రభాస్ - మారుతి.. ఓ కండిషన్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అదృష్టం ఏమిటో గాని బాహుబలి సినిమా తర్వాత మళ్ళీ లక్కు దగ్గరికి కూడా రావడం లేదు. ఆఫర్లు అయితే బాగానే వస్తున్నాయి కానీ విజయాలు మాత్రం ఇంకా డిస్టెన్స్ మెయింటైన్ చేస్తున్నాయి. సాహో సినిమా పూర్తిస్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. ఇక తర్వాత రాధే శ్యామ్ మరొకపెద్ద డిజాస్టర్ గా నిలిచింది. ఇక కనీసం ఉన్నది ఉన్నట్లుగా తీసినా రామాయణం బ్యాగ్రౌండ్ మూవీ ఆదిపురుష్ పై మంచి అంచనాలు ఉండేవి. కానీ ప్రభాస్ బ్యాడ్ లక్ ఈ సినిమాను కూడా అంటుకోవడం ఇప్పుడు ఫాన్స్ ను కూడా నిరాశకు గురిచేస్తోంది. అయితే ఇప్పుడు ఇదే బ్యాడ్ సెంటిమెంట్లో ప్రభాస్ రొటీన్ డైరెక్టర్ మారుతి తో సినిమాను మొదలుపెట్టడం ఆశ్చర్యాన్ని కలిగించింది. అందులోనూ మారుతి పక్క కమర్షియల్ డిజాస్టర్ తో షాక్ ఇచ్చాడు. దీంతో అతనిపై ఆడియన్స్ అయితే నమ్మకంతో లేరు. మళ్లీ నమ్మకం రావాలి అంటే ఏదో అద్భుతమైనా జరగాలి. అయితే మొత్తానికి ఏదో ఒక రకంగా అయితే సినిమా షూటింగ్ మొదలు పెట్టేశారు. మొదటి షెడ్యూల్లో మూడు రోజుల ప్రభాస్ షూటింగ్ పనులు కూడా పూర్తయ్యాయి. మరో నాలుగు రోజులు మిగతా నటీనటులతో కొన్ని సన్నివేశాలను షూట్ చేయనున్నారు. ఇందులో వృద్ధి కుమార్ వైవా హర్ష కూడా పాల్గొననున్నారు. అయితే మారుతికి అడ్వాన్స్ ఇవ్వడం వల్ల అలాగే కొన్ని భారీ సెట్స్ నిర్మించడం వల్ల సినిమా షూటింగ్ మొదలు పెట్టక తప్పలేదు. ఎలాగు ఇన్వెస్ట్ చేశారు కాబట్టి తొలి షెడ్యూల్ ఎలా వచ్చింది అనేది ఒకసారి



ఆలోచనకు వద్దామని ప్రభాస్ టీం డిసైడ్ అయ్యిందట. అందుకే చడి చప్పుడు లేకుండా షూటింగ్ స్టార్ట్ చేశారు. ఇప్పుడు కండిషన్ ఏమిటి అంటే ఫస్ట్ షెడ్యూల్ ఎలా వచ్చింది అనే దానిమీద ఈ ప్రాజెక్టు పూర్తి అవ్వచ్చు లేదా పూర్తి కాకపోవచ్చు అని తెలుస్తోంది. కానీ మారుతి మీద కొంత నమ్మకంగా ఉన్నట్లు మాత్రం కనిపిస్తోంది. మరి మారుతి ఏ విధంగా ప్రజెంట్ చేస్తాడో చూడాలి.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989